


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

గురువారం,
సెప్టెంబరు 15, 2022

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 6 | వెల 4/-


## యెడియూరప్ప అవినీతిపై విచారణ ఆదేశించిన కోర్టు



బెంగళూరు, సెప్టెంబర్ 14: కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి యెడియూరప్ప, ఆయన కుటుంబ సభ్యులపై వచ్చిన అవినీతి ఆరోపణలకు సంబంధించిన ప్రైవేటు ఫిర్యాదు ఆధారంగా ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు జరపాలని బెంగళూరు అదనపు సిటీ సివిల్ సెషన్స్ జడ్జి ఆదేశాలు జారీచేశారు. అవినీతి ఆరోపణలపై మరోసారి విచారణ జరపాలని స్పెషల్ కోర్టును కర్ణాటక హైకోర్టు ఆదేశించిన వారం రోజులకు ఈ తీర్పు రావడం గమనార్హం.

## కాంగ్రెస్ చీఫ్ పదవికి గెహ్లాట్ నామినేషన్?



కాంగ్రెస్ అధ్యక్ష పదవికి రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ నామినేషన్ వేయనున్నట్టు తెలిసింది. ఈ నెల 24 నుంచి 30వ తేదీలోగా ఆయన నామినేషన్ దాఖలు చేస్తారని సమాచారం. అంతేకాకుండా పార్లమెంటరీ పార్టీ నేతగా రాహుల్ గాంధీని ఎన్నుకొనేలా ప్రతిపాదన ఉన్నట్టు తెలిసింది. ఈ ఏడాది డిసెంబర్‌లో గెహ్లాట్‌ను రాజ్యసభకు పంపి, ఆయన కుమారుడిని రాజస్థాన్ క్యాబినెట్‌లోకి తీసుకొనే సూచనలు ఉన్నట్టు సమాచారం.

# కిషన్ అన్నా భారీ ప్రాజెక్టు ఇదేనా!

### మూడు లిఫ్టులను ప్రారంభించిన కేంద్రమంత్రి
### అతిపెద్ద ప్రాజెక్టును తెచ్చారంటూ కేటీఆర్ సెటైర్
### లిఫ్టులపై ప్రధాని మోదీ బొమ్మ పెట్టారా? లేదా?
### సోషల్ మీడియాలో కిషన్‌రెడ్డిపై వ్యంగ్యాస్త్రాలు



హైదరాబాద్, : 'వెల్‌డన్ కిషన్ అన్నా.. కేంద్రప్రభుత్వం నుంచి రాష్ట్రానికి భారీ ప్రాజెక్టును తీసుకొచ్చారు..' అంటూ కేంద్ర మంత్రి జీ కిషన్‌రెడ్డిపై రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ వ్యంగ్యాస్త్రాలను సంధించారు. సీతాఫల్‌మండి రైల్వే స్టేషన్‌లో మూడు ప్యాసింజర్ లిఫ్టులను కిషన్‌రెడ్డి ప్రారంభించి జాతికి అంకితం చేయడంపై కేటీఆర్ ఈ సెటైరిక్ ట్వీట్ చేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఇంత పెద్ద ప్రాజెక్టును తీసుకురావడంలో బీజేపీ ఎంపీ అతిపెద్ద లక్ష్యాన్ని సాధించారని వ్యంగ్యంగా ప్రశంసించారు. గతంలో కరోనా సమయంలో అన్నార్తులకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కుర్‌కురేలను పంపిణీ చేసి విమర్శల పాలయ్యారు. తాజాగా సీతాఫల్‌మండి రైల్వేస్టేషన్‌లో ఏర్పాటు చేసిన లిఫ్టలను జాతికి అంకితం చేయడంపై సోషల్ మీడియాలో నెటిజన్లు మంత్రిని ఆడుకున్నారు. లిఫ్టులను జాతికి అంకితం చేస్తూ ఏర్పాటు చేసిన శిలాఫలకం ఫొటో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. కేంద్రమంత్రి తీరుపై జోకులు పేల్చుతూ ట్రోల్ చేశారు నెటిజన్లు. 'మా సికింద్రాబాద్ ఎంపీ.. మూడు లిఫ్టులు.. ఆరు కుర్‌కురే ప్యాకెట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథకంలో తీసుకెళ్తున్నారు..' అని కొందరు ఎద్దేవా చేయగా.. 'తెలంగాణ ప్రభుత్వం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులను జాతికి అంకితం చేస్తే.. బీజేపీ కేంద్రమంత్రి మాత్రం ప్యాసింజర్ లిఫ్ట్‌లను జాతికి అంకితం చేస్తున్నారు..' అని మరికొందరు వ్యంగ్య బాణాలు సంధించారు. 'కిషన్‌రెడ్డి కనీసం లిఫ్ట్‌లనైనా ప్రారంభించారు. కరీంనగర్, నిజామాబాద్ బీజేపీ ఎంపీలు వాటిని కూడా ప్రారంభించడం లేదు..' అని ఓ నెటిజన్ పేర్కొన్నారు. కిషన్‌రెడ్డిని లిఫ్టుల శాఖ మంత్రిగా మరొకరు సంబోధించారు. 'నిన్న కుర్‌కురేలు.. నేడు లిఫ్టులు.. మున్ముందు జాతికి ఏం అంకితం చేయబోతున్నారు సార్. ఇలాంటి గొప్ప వ్యక్తి రుణం తెలంగాణ ఏమిచ్చి తీర్చుకుంటుంది' అంటూ కొందరు హాస్యపూరితంగా విమర్శించారు.

### కొత్త పార్లమెంట్‌కు అంబేద్కర్ పేరు సముచితం: కేటీఆర్

నూతన పార్లమెంట్ భవనానికి భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేదర్ పేరు పెట్టాలని తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఏకగ్రీవ తీర్మానం చేసిందని మంత్రి కేటీఆర్ తెలిపారు. ప్రజాస్వామ్యంలో అత్యున్నత చట్టసభకు రాజ్యాంగ నిర్మాత పేరు పెట్టడం సముచితమని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ అసెంబ్లీ తీర్మానంపై ఎన్డీఏ ప్రభుత్వం కూడా సానుకూలంగా స్పందిస్తుందని ఆశిస్తున్నట్టు మంత్రి కేటీఆర్ ట్విట్టర్‌లో పేర్కొన్నారు. రైలులో గర్భిణికి ప్రసవం చేసిన మెడికల్ విద్యార్థినిని మంత్రి కేటీఆర్ మరో ట్వీట్‌లో అభినందించారు.



### సంచార పశువైద్యశాలలు

# దేశానికే ఆదర్శం

### కులవృత్తుల ప్రోత్సాహానికే చేపపిల్లలు, గొర్రెలు, బర్రెల పంపిణీ: మంత్రి హరీశ్‌రావు

### తలసానితో కలిసి పశు సంవర్ధక శాఖపై సమీక్ష

హైదరాబాద్ : జీవాలకు మరింత మెరుగైన వైద్యసేవలు అందించేందుకుగాను అవసరమైన స్థాయిలో పశువైద్యులను తయారు చేసేందుకు త్వరలోనే నాలుగు నూతన వెటర్నరీ కాలేజీలను ఏర్పాటు చేయనున్నట్టు ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. బుధవారం ఆయన ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలో పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి పశుసంవర్ధక, మత్స్యశాఖల ఆధ్వర్యంలో అమలవుతున్న పథకాలు, సాధించిన ఫలితాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ%ూ% సంక్షేమ కార్యక్రమాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. సీఎం కేసీఆర్ ఆలోచనల మేరకు పశువులకు మెరుగైన, వేగవంతమైన వైద్యం అందించేందుకు రాష్ట్రంలో మొదట ప్రారంభించిన సంచార పశు వైద్యశాలలను కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రారంభించడం నిదర్శనమన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే పశుసంవర్ధక శాఖకు గతంలో ఎన్నడూ లేని విధంగా కోట్లాది రూపాయలను కేటాయిస్తూ అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్న విషయాన్ని వివరించారు. రాష్ట్రంలోని అన్ని పశు వైద్యశాలల్లో మౌలిక సదుపాయాలు, సౌకర్యాలు కల్పిస్తూ పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తున్నట్టు పేరొన్నారు. రూ.370 కోట్ల ఖర్చుతో 58,992 పాడిబర్రెలను సబ్సిడీపై పంపిణీ చేసినట్టు చెప్పారు. అదేవిధంగా పాల సేకరణపై లీటరు పాలకు 4 రూపాయల నగదు ప్రోత్సాహకం అందించడం, సబ్సిడీపై గడ్డి విత్తనాల సరఫరా, ఉచితంగా పశువులకు వైద్యసేవలు, మందుల పంపిణీ వంటి కార్యక్రమాల అమలుతో నష్టాలలో ఉన్న విజయ డెయిరీ నేడు రూ.800 కోట్ల టర్నోవర్‌కు చేరుకున్నదని వివరించారు. కులవృత్తులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో సబ్సిడీపై గొర్రెల పంపిణీని చేపట్టగా, రాష్ట్రంలో గొర్రెల సంపద గణనీయంగా పెరిగిందని అధికారులు మంత్రికి వివరించారు. ఉచిత చేపపిల్లల పంపిణీ పథకంతో మత్స్యసంపద మూడింతలు పెరిగిందని, మత్స్యకారుల ఉపాధి అవకాశాలు మరింతగా పెరిగాయని చెప్పారు. ఈ సంవత్సరం 26,778 నీటి వనరులలో 88.53 కోట్ల చేపపిల్లలను రూ.68 కోట్ల వ్యయంతో విడుదల చేస్తున్నట్టు తెలిపారు. అదేవిధంగా ఈ సంవత్సరం 350 నీటి వనరులలో రూ.25 కోట్ల ఖర్చుతో 10 కోట్ల రొయ్యపిల్లలను విడుదల చేసేందుకు చర్యలు చేపట్టినట్టు చెప్పారు. ఈ సమావేశంలో పశుసంవర్ధక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అధర్‌సిన్హా, ఆర్థికశాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, షీప్ ఫెడరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజ్ యాదవ్, మత్స్యశాఖ కమిషనర్ లచ్చిరామ్ భూక్యా, పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ రాంచందర్, టీఎస్ఎల్‌డీఏ సీఈవో మంజువాణి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీశైలానికి 3.51 లక్షల క్యూసెక్కులు

### నాగార్జునసాగర్‌కు 3.42 లక్షల క్యూసెక్కుల వరద

ప్రాజెక్టులకు ఇన్‌ఫ్లోలు కొనసాగుతున్నాయి. బుధవారం జూరాల ప్రాజెక్టుకు 2.48 లక్షల క్యూసెక్కుల వరద వస్తుండగా 43 గేట్లు ఎత్తి దాదాపు అంతే స్థాయిలో దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం జలాశయానికి 3,51,456 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదు కావడంతో 10 గేట్లను 10 అడుగుల మేర ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నా రు. ఇక్కడ 3.40 లక్షల క్యూసెక్కుల అవుట్‌ఫ్లో న మోదైంది. నాగార్జునసాగర్ రిజర్వాయర్‌కు శ్రీశైలం నుంచి 3,42,085 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగింది. దాంతో ఎన్నెస్పీ అధికారులు సాగర్ ప్రాజెక్టు 16 క్రస్ట్ గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. ప్రాజెక్టు నుంచి మొత్తం 2,36,080 క్యూసెక్కుల అవుట్‌ఫ్లో నమోదైంది. సాగర్ పూర్తిస్థాయి నీటి మట్టం 590 అడుగులు (312 టీఎంసీలు) కాగా ప్రస్తుతం 588.70 అడుగులు (308.7708 టీఎంసీలు)గా ఉన్నది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా సంగారెడ్డి జిల్లాలోని సింగూరు ప్రాజెక్టుకు 13,357 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో, 13,348 క్యూసెక్కుల అవుట్‌ఫ్లో నమోదైంది.

## దేవాదాయశాఖవే 540 ఎకరాలు

### కూకట్‌పల్లి ఉదాసీన్ మఠం భూములపై సుప్రీంకోర్టు తీర్పు

### భూముల విలువ 15 వేల కోట్లు.. మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి హర్షం



హైదరాబాద్ : హైదరాబాద్ నగర నడిబొడ్డున కూకట్‌పల్లి వై-జంక్షన్ వద్ద ఉన్న అత్యంత విలువైన 540.30 ఎకరాల భూమిపై పూర్తిహక్కులు దేవాదాయ శాఖ పరిధిలోని ఉదాసీన్ మఠానికే చెందుతాయని దేశ సర్వోన్నత న్యాయస్థానం స్పష్టంచేసింది. ఈ మేరకు ఉదాసీన్ మఠం వర్సెస్ గల్ఫ్ ఆయిల్ కార్పొరేషన్ (ఐడీఎల్ కెమికల్స్) కేసులో గత మంగళవారం సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. ఈ భూముల విలువ బహిరంగ మార్కెట్‌లో రూ.15వేల కోట్ల వరకు ఉంటుందని అంచనా. కూకట్‌పల్లి వై-జంక్షన్ వద్దగల తమ భూములను 1964, 1966, 1969, 1978లో నాలుగు దఫాలుగా ఐడీఎల్ ఇండస్ట్రీ బఫర్‌జోన్ కోసం 99 ఏండ్లకు 2వ పేజీలోదేవాదాయశాఖవే 540 ఎకరాలు ఉదాసీన్ మఠం లీజుకిచ్చింది. బఫర్‌జోన్ కింద ఉన్న ఈ భూముల్లో 538 ఎకరాల విస్తీర్ణంలో గల్ఫ్ ఆయిల్ కా ర్పొరేషన్ రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని ప్రారంభించింది. దీన్ని సవాల్ చేస్తూ ఉదాసీన్ మఠం దేవాదాయ శాఖ ట్రి బ్యునల్‌ను ఆశ్రయించింది. పిటిషన్‌ను విచారించిన ట్రిబ్యునల్ 2011లో గల్ఫ్ ఆయిల్ కార్పొరేషన్‌కు ఇచ్చిన లీజును రద్దుచేసింది. దీన్ని సవాల్‌చేస్తూ గల్ఫ్ ఆయిల్ కార్పొరేషన్ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేయగా, 2013లో ఆ పిటిషన్‌నూ హైకోర్టు డిస్మిస్ చేసింది. దీనిపై గల్ఫ్ ఆయిల్ కార్పొరేషన్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. 2013 నుంచి స్టేటస్‌కో మెయింటైన్ చేయాలని ఆదేశించిన సుప్రీంకోర్టు.. గత మంగళవారం తుది తీర్పును వెలువరించింది. గల్ఫ్ ఆయిల్ కార్పొరేషన్ పిటిషన్‌ను కొట్టిపారేస్తూ.. ఆ భూములపై పూర్తిహక్కు దేవాదాయశాఖ పరిధిలోని ఉదాసీన్ మఠానికే ఉన్నదని ప్రకటించింది.


## ఆహ్వానం

వార్త మిర్రర్ తెలుగు దినపత్రిక

వార్త మిర్రర్ తెలుగు డిజిటల్ పత్రికలో పనిచేయడానికి జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు కావలెను. ఉమ్మడి జిల్లా కేంద్రాల వారిగా స్టాఫ్ రిపోర్టర్ల నియామకం జరుగుతుంది. అనుభవం, అర్హత బట్టి వేతనం ఉంటుంది. మండల కేంద్రాలలో పనిచేయడానికి కంట్రీ బ్యూటర్లు కావలెను. ఆసక్తి ఉన్నవారు.

సంప్రదించండి

ఉప్పల వెంకటేష్, నెట్ వర్క్ ఇంచార్జీ

9199492224 50



## కొడవటంచ దేవస్థానంనకు ఏసి బహుకరణ

రేగొండ : వార్త మిర్రర్ : రేగొండ మండలంలోని సుప్రసిద్ధ దేవస్థానం కొడవటంచ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి కే పి సి ప్రాజెక్ట్ లిమిటెడ్ డైరెక్టర్ సాయి రతన్ సన్నీ చేతుల మీదుగా స్వామి వారి ఆలయానికి ఏసీ బహుకరణ చేయడం జరిగింది. అనంతరం ఆలయ అర్చకులు సన్నీ కుటుంబ సభ్యుల పేరు మీద పూజలు నిర్వహించి అర్చనలు చేశారు. స్వామివారి చల్లని చూపుతో వ్యాపారంలో అభివృద్ధి సాధించాలని దీవెనలిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మాదాటి అనిత కరుణాకర్ రెడ్డి స్థానిక సర్పంచ్ పబ్బ శ్రీనివాస్ గౌడ్, సాయి రతన్ సన్నీ యువసేన సభ్యులు గుండెకారి గణేష్, తూముల కర్ణాకర్,కునాడి జెనదిర్, ఆలయ అర్చకులు,సిబ్బంది పాల్గొన్నారు.



## పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డినీ పరామర్శించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత

యాదాద్రి వార్త మిర్రర్ : యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం నాగారం గ్రామంలో తన నివాసం సింగిరెడ్డి నరసింహారెడ్డినీ పరామర్శించిన ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి. ఆలేరు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు వినతిపత్రం

వార్త మిర్రర్ సెప్టెంబర్ 14: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ వాసులు మేడ్చల్ జిల్లా తెరాస పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు శంభీపూర్ లోని కార్యాలయం వద్ద స్థానిక కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. బస్తీలో మౌళిక వసతులు కల్పించాలని వినతిపత్రం అందజేయగా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగరాజు యాదవ్, సుధాకర్, శ్రీనివాస్, చంద్రశేఖర్, సుభాష్ రెడ్డి, రవి, మన్మథరావు, శ్రీనివాస్, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.



## మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అధ్యక్షతన కమిషనర్ వంశీకృష్ణ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో సమీక్ష సమావేశం

వార్త మిర్రర్ సెప్టెంబర్ 14 : నిజాంపేట్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అధ్యక్షతన కమిషనర్ వంశీ కృష్ణ కలిసి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో బస్తీ దావాఖన నిర్మాణాల ఏర్పాటు, కార్పొరేషన్ పరిధిలో రోడ్ ప్యాచ్ పనులు,బతుకమ్మ ఘాట్ నిర్మాణ పనులు,అదే విధంగా వైకుంఠ ధామం నిర్మాణ పనుల పూర్తి వంటి పలు కీలక అంశాలను నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఆయా విభాగాల అధికారులతో,మరియు సిబ్బంది తో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కార్పొరేషన్ అధికారులు, మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వార్త మిర్రర్ సెప్టెంబర్ 14 జూబ్లీహిల్స్ : తెలంగాణ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే వార్షికోత్సవాల సందర్భంగా సెప్టెంబర్ 10 నుండి 17 వరకు జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా శ్రీనగర్ కాలనీ మార్బుల్ హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య మరియు సిఐటియు మాజీ నాయకులు టి ఎన్ వి రమణ గారికి నివాళులర్పిస్తూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి 10 లక్షల ఎకరాల భూ పంపిణీ చేసి, 3000 గ్రామాలను విముక్తి చేసిన కమ్యూనిస్టుల పాత్ర అమేఘమైనది సిఐటియు నాయకులు ఎన్ పాపారావు , రాపర్తి అశోక్ తెలపడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోట్లు తెచ్చి కార్మిక హక్కులను కాలరాస్తుందని లేబర్ కోడులకు వ్యతిరేకంగా పోరాడాలని కార్మిక హక్కులను చట్టాలను రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరం ఐక్యంగా ఉండి సాధించుకోవాలని తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో పోరాడుదామని పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో హమాలి యూనియన్ నాయకులు శేఖర్ ,సూర్యనారాయణ, వర్ధన్ సత్యనారాయణ ,తిరుపతి ,రాజు ,ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు

# సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తే కాలగర్భంలో కలిసిపోతారు

### బిజెపికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి హెచ్చరిక



మిర్యాలగూడ వార్త మిర్రర్ : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని వక్రీకరించాలని ప్రయత్నం చేస్తే, భూమి కోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం జరిగిన పోరాటాన్ని మతోన్మాద ఉద్యమంగా చిత్రీకరిస్తే చరిత్ర మిమ్మల్ని క్షమించబోదని చరిత్ర మిమ్మల్ని కాలగర్భంలో కలిపి వేస్తుందని జూలకంటి రంగారెడ్డి తెలిపారు. మిర్యాలగూడ మండలం తడకమళ్ళ గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొని యూనియన్ సైన్యాలు చేత కాల్చి చంపబడ్డ అమరవీరులు కామ్రేడ్ దేవీ రెడ్డి చిన్న లక్ష్మి నర్సింహారెడ్డి, కామ్రేడ్ గుడా వెంకన్న, రైతాంగ సాయుధ పోరాట యోధులు సిపిఎం సీనియర్ నాయకులు అమరజీవి కామ్రేడ్ గట్టిగొప్పుల రాంరెడ్డి గార్ల వారసత్వాన్ని కొనసాగిస్తున్నటువంటి కుటుంబ సభ్యులను సిపిఎం తడకమళ్ళ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చినటువంటి సి పిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జూలకంటి రంగారెడ్డి గారు మాట్లాడుతు భారత రైతాంగ ఉద్యమ చరిత్రలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉందని వారు అన్నారు. నైజాం నిరంకుశ పాలనకు, జమీందారీ విధానానికి వ్యతిరేకంగా భూమి కోసం, విముక్తి కోసం తెలంగాణ ప్రజలు జరిపిన పోరాటం అది అన్నారు. ఈ పోరాట ప్రాముఖ్యత నేటి తరం తెలుసుకోకుండా పాలక పార్టీలన్నీ విమోచన నాటకాన్ని తెరమీదకు తెస్తున్నాయని నైజాం నవాబు ప్రభుత్వ పాలనలో ప్రజలు ఎట్టి హక్కులు లేకుండా, వెట్టి చాకిరి చేస్తూ, దారుణ దోపిడీకి గురవుతున్న సమయంలో ఆంధ్రమహాసభ ఏర్పాటు జరిగిందని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యక్ష కార్యాచరణ చేపట్టిందని వెట్టి చాకిరి రద్దు, కౌలు తగ్గింపు, దున్నే వానికే భూమిపై హక్కుల డిమాండ్‌ను ముందుకు తెచ్చిందని ప్రజల పెద్దఎత్తున సంఘటిత పడ్డారు. "నీ బాంచన్ దొర" అన్న పేద ప్రజలు కమ్యూనిస్టు పార్టీ కలిగించిన చైతన్యంతో జమీందార్ల, దేశ్ ముఖ్‌ల, భూస్వాముల దోపిడీ దౌర్జన్యాలను ఎదిరించసాగారని వెట్టిచాకిరిని వ్యతిరేకించారని భూమి కోసం పోరు ప్రారంభమైందని జమీందార్ల, దేశ్ ముఖ్‌ల గుండెల్లో వణుకు పుట్టిందని అన్నారు. కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన ఈ దాడులను తిప్పికొట్టేందుకు గెరిల్లా దళాలు ఏర్పడ్డాయని సాయుధ పోరాటం ద్వారా పది లక్షల ఎకరాల భూములు ప్రజలు స్వాధీన పర్చుకుని వేలాది గ్రామ రాజ్యాలను ఏర్పాటు చేసుకున్నారని అన్నారు. ప్రజలతిరుగుబాటుకు భయపడి జమీందార్లు, దేశ్ ముఖ్‌లు, జాగీర్దార్లు, పట్టణాలకు పారిపోయారని అన్నారు. నిజాం నిరంకుశ ప్రభుత్వం రైతాంగ పోరాట ప్రాంతంలో మిలటరీ క్యాంపు పెట్టి గ్రామాలపై దాడులు సాగించిందని తీవ్ర చిత్ర హింసలకు గురిచేసిందని ప్రజలను ఒకేచోట మందవేసి పాశవికంగా హింసించారని స్త్రీలపై అత్యాచారాలకు పాల్పడ్డారని పచ్చి బాలింతలను కూడా వదిలిపెట్టలేదని తల్లుల ఎదుటే పిల్లలను చంపటం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. నాటి సాయుధ పోరాటాన్ని స్వార్థరాజకీయ ప్రయోజనాలకు వాడుకోకుండా ఆనాటి పోరాట అనుభవాలను నేడు యువతరానికి అందించాలనీ ఆ స్ఫూర్తితో ముందుకు పోవాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవి నాయక్, జిల్లా కమిటీ సభ్యులు మల్లు గౌతంరెడ్డి,రాగిరెడ్డి మంగారెడ్డి, చౌగాని సీతారాములు, మండల కార్యదర్శి వర్గ సభ్యులు చౌగాని సైదమ్మ , జిల్లా నగేష్,వెంకన్న, శాఖ కార్యదర్శిలు గుంటి శీను, సుధాకర్, పుల్లయ్య, అమరవీరుల కుటుంబ సభ్యులు రామ్ రెడ్డి, గూడా వెంకన్న,వరలక్ష్మి, నాయకులు సోమయ్య,వెంకట్ రెడ్డి బక్కారెడ్డి, సైదులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయానిధి ఎల్ఓసీ అందజేత రంగారెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ బి. విజయ్ శేఖర్‌గౌడ్



వార్త మిర్రర్ సెప్టెంబర్ 14: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని పంచశీల కాలనీకి చెందిన మధుస్మిత జెన అనారోగ్యంతో బాధపడుతుంది. ఆర్థిక ఇబ్బందులు ఉండడంతో సహకరించాలని ఆమె తండ్రి సురేంద్ర కుమార్ మేడ్చల్ జిల్లా తెరాస పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆశ్రాయించాడు. స్పందించిన ఎమ్మెల్సీ ప్రభుత్వం తరపున వైద్యం చేయించుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం ఎల్ఓసీ మంజూరు చేయించారు. ఈ మేరకు స్థానిక కార్పొరేటర్ బి. విజయ్ శేఖర్ గౌడ్ ఈరోజు సురేంద్ర కుమార్ కు రూ.1.50 లక్షల ఎల్ఓసీ పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ అధ్యక్షులు ఏర్వ శంకరయ్య, వార్డ్ మెంబర్ భాస్కర్ రెడ్డి, నేతలు ఏర్వ సాయికిరణ్, జ్యోతి, సుధాకర్, యాదిరెడ్డి, నర్సింహా రెడ్డి, అజయ్, మాధవరెడ్డి, వెంకటేష్, రాణి, లావణ్య, ఈశ్వరి, కరుణ, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల భూములు కొట్టేయాలన్నదే బడా బాబుల ప్లాన్

### మధుర నగర్ ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ లక్ష్మారెడ్డి



రంగారెడ్డి, వార్త మిర్రర్ : రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్టు మండలం తట్టి అన్నారం రెవెన్యూ గ్రామం మధుర నగర్ కాలని ప్లాట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం మధ్యాహ్నం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఏ ఓ కు మధుర నగర్ లోని ప్లాట్ల సమస్యలపై వినతి పత్రం అందజేశారు. అనంతరం కలెక్టరేట్ ముందర బాధితులతో కలిసి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు . ఈ సందర్భంగా మధుర నగర్ ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... తట్టి అన్నారం రెవెన్యూ గ్రామంలోని సర్వే నెంబర్లు 108,109, 110, 111 లోని 70 ఎకరాల 39 గుంటల భూమి పట్టాదారు అయిన మద్ది సత్యనారాయణ రెడ్డి 1982 లో దాదాపు 840 ప్లాట్లతో వెంచర్ చేసి ప్లాట్లను విక్రయించారని తెలిపారు. ఈ భూమిని అధికారులతో కలిసి కొంతమంది రాజకీయ నాయకులు ఆక్రమించుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు . సొంత ఇంటి కలను నెరవేర్చుకునే క్రమంలో ప్లాట్లను కొన్న కొనుగోలుదారులు ఈ భూమి ఆన్లైన్ రికార్డులలో వారి పేరిట లేకపోవడంతో ఆందోళన చెందుతున్నారన్నారు. ఈ సమస్యపై ఇప్పటికే కలెక్టర్ దృష్టికి తీసుకుపోవడం జరిగిందనీ, ఈ భూమిని ఆక్రమించుకోవడానికి సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. తక్షణమే తగిన విచారణ జరిపి బాధితులకు వారి భూమిని అప్పజెప్పాలని కోరమన్నారు. ఇక్కడ న్యాయం జరగకపోతే చట్టపరంగా ఎంత దూరమైన వెళ్లడానికి సిద్ధం అని చెప్పారు. బాధితుల కుటుంబ సభ్యులతో కలిసి సుమారు 3000 మందితో కలెక్టరేట్ ముందు ఆందోళన కార్యక్రమం చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మధురా నగర్ కాలనీ ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోషియేషన్ ప్రతినిధులు సిహెచ్ సత్యనారాయణ , అంజనేయులు, పి .నరసింహ రెడ్డి , ముద్దగౌని రంజీత్ గౌడ్ , మనీష్ గౌడ్ , అమరా రెడ్డి , సమద్ , రాజశేఖర్ రెడ్డి , సంజయ్ , సతీశ్ కుమార్ , శ్రీనివాస్ యాదవ్ , సునీల్ సాగర్ , మహేందర్ రెడ్డి , నరేందర్ రెడ్డి తదితరులున్నారు.

# అవినీతి పరుడైన లంచగొండి కుత్బుల్లాపూర్ సర్కిల్ 25 టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ వికాస్ వెంటనే సస్పెండ్ చేయాలి



వార్త మిర్రర్ సెప్టెంబర్ 14: జీడిమెట్ల 132 డివిజన్ పరిధిలోని భద్ర సాయి నగర్ లో 60 గజాల స్థలంలో నిర్మించిన ఇంటిని ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా భవనాన్ని కూల్చివేసినారు. టాక్స్ అసెస్మెంట్, కరెంటు, మంచినీటి కనెక్షన్ అన్ని చట్టపరంగా ఉన్నా కానీ భవనాన్ని కూల్చారు. వేరే భవనాలకు ఇచ్చినటువంటి నోటీసులను పక్కనపెట్టి మా 60 గజాల స్థలంలో నిర్మించినటువంటి భవనాన్ని కూల్చివేయించిన కుత్బుల్లాపూర్ సర్కిల్ 25 టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ వికాస్. టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ కె.యం. ప్రతాప్ దృష్టికి బాధితులు తీసుకపోగా, ఆయన వెంటనే స్పందించి నోడల్ అధికారి గాజులరామారం డి సి. ప్రశాంతి సర్కిల్ 26 కార్యాలయంలో కలిసి, ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా 60 గజాల స్థలంలో నిర్మించిన భవనాన్ని కూల్చివేయడం ఏంటని నిలదీశారు. అది ప్రభుత్వ స్థలం కాదు, ప్రైవేట్ స్థలం, రిజిస్ట్రేషన్ చేసినటువంటి స్థలం. ప్రభుత్వం 75 గజాల లోపు వున్న స్థలంలో నిర్మించే భవనాలకు అనుమతులు అవసరం లేదు అని చెప్పుతుండగా, ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా 60 గజాల స్థలంలో నిర్మించిన భవనాన్ని కూల్చివేయడం విడ్డూరంగా ఉందన్నారు. దీని వలన ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందన్నారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ 25 టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ వికాస్ పై చట్టపరమైన చర్యలు చేపట్టాలన్నారు మరియు బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. నోడల్ అధికారి గాజులరామారం సర్కిల్ 26 డిసి ప్రశాంతి స్పందించి, కుత్బుల్లాపూర్ టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ వికాస్ పై చట్టపరమైన చర్యలు చేపడతామన్నారు. బాధిత కుటుంబం మరియు బస్తీవాసులు ప్లే కార్లు పట్టుకొని సామాన్య పౌరులను ఇబ్బంది పెడుతున్న వికాస్ లాంటి, అవినీతి పరులైన, లంచగొండి సెక్షన్ ఆఫీసర్లను వెంటనే సస్పెండ్ చేయాలని విధుల నుంచి తొలగించాలని కుత్బుల్లాపూర్ సర్కిల్ 25, గాజులరామారం సర్కిల్ 26 కార్యాలయాల ముందు నినాదించారు

# గ్రామ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే పైళ్లకు వినతి

### గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడమే లక్ష్యం: సర్పంచ్ మనీష్



వార్త మిర్రర్, మల్కాజ్గిరి : భువనగిరి మండలం వడాయిగూడెం గ్రామంలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ బుధవారం గ్రామ సర్పంచ్ గుండు మనీష్ గౌడ్, గ్రామ పెద్ద టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్ భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ఎస్సీ కాలనీ వాసుల కోసం ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టాలని , ఎస్సీ కాలనీలో సిసి రోడ్ల మరమ్మత్తులు , కొత్త రోడ్ల నిర్మాణం చేయాలని కోరారు. ఎస్సీ కాలనిలోని ఊరపోచమ్మ గుడి నుండి స్మశాన వాటికలోని దహనవాటికల వరకు సుమారు రెండు వందల మీటర్ల సిసి రోడ్డు నిర్మాణం చేయాలని , గ్రామంలో అక్కడక్కడ మిగిలిపోయిన సిసి రోడ్ల నిర్మాణం చేయాలని పేర్కొన్నారు. గ్రామంలో అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి నిధులు కేటాయించాలన్నారు. గ్రామంలోని ఇరిగేషన్ పరిధిలోని చెరువును అభివృద్ధి చేసి చెరువు కట్టపై సిసి రోడ్లు ఏర్పాటు చేసి పాదాచారులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. గ్రామ ముఖద్వారం నుండి మొదలుకొని ప్రధాన రహదారిపై బీటీ రోడ్లు కేవలం 12 ఫీట్లు ఉన్నాయని రోడ్డుకు ఇరువైపులా మరో రెండు మీటర్ల చొప్పున సిసి నిర్మాణం చేపట్టాలని అన్నారు. స్పందించిన ఎమ్మెల్యే పైళ్ల వెంటనే అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ నీల పోశెట్టి గౌడ్ , కో ఆప్షన్ సభ్యులు కళ్యాం కృష్ణ గౌడ్ , గౌడ సంఘం అధ్యక్షుడు బబ్బురి పోశెట్టి గౌడ్ , టిఆర్ఎస్ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి జక్కుల చంద్రయ్య యాదవ్ , నోముల నర్సింహ్మ యాదవ్ , వట్టిపల్లి రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సగర కులానికి ఆధునిక యంత్రాలు, సాంకేతిక పనిముట్లు కేటాయించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన రాష్ట్ర సగర యువజన సంఘం కోశాధికారి సందుపట్ల రాము సాగర్



యాదాద్రి వార్త మిర్రర్ : తెలంగాణ ప్రభుత్వం బిసిలలో ఇతర కులవృత్తులకు గొర్లు , బర్లు , చేపలు ఇస్తున్నట్లుగా నిర్మాణ రంగం, ఉప్పర పని కులవృత్తిగా గల సగరులను ప్రభుత్వం ఆధునిక యంత్రాలు, నిర్మాణ రంగం , సెంట్రింగ్ పనిముట్లు అందించి సగర కులస్తులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన "తెలంగాణ సగర యువజన సంఘం" రాష్ట్ర కోశాధికారి సందుపట్ల రాము సాగర్



## మిర్యాలగూడ జిల్లా సాధన కోసం మహా ప్రతిజ్ఞ

మిర్యాలగూడ వార్త మిర్రర్ : మిర్యాలగూడ జిల్లా సాధనే లక్ష్యంగా కొనసాగుతున్న ఉద్యమంలో భాగంగా మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరు నగర్ భార్గవ్ ఆధ్వర్యంలో బుధవారము మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక మున్సిపల్ కాంప్లెక్స్ వద్ద ఉదయం మహా ప్రతిజ్ఞను వివిధ సంఘాల నాయకులు ప్రజలతో ఈ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా తిరునగరి భార్గవ్ మాట్లాడుతూ కొత్త జిల్లాల ఏర్పాటు క్రమంలో మిర్యాలగూడ కేంద్రంగా జిల్లాను ప్రకటించాలని ఉద్యమాలు చేసిన ప్రకటించకపోవడం మళ్లీ కొన్ని నెలలుగా మిర్యాలగూడ జిల్లా కావాలని ప్రజలలో మళ్లీ జిల్లా ఏర్పాటు ఆకాంక్షతో ఉద్యమాలు చేపడుతూ ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు అందజేస్తున్నారు అని ప్రజా ప్రతినిధులు రాజీనామాల ద్వారా రాజకీయ సంక్షోభం ఏర్పడుతుంది తప్ప జిల్లా సాధన దిశగా ఉపయోగపడదని అందుకు అన్ని మండలాల ప్రజలను ఉద్యమ దిశగా వచ్చేటట్లు తగు కార్యాచరణతో ముందుకు వెళ్తామని అందుకు తన సంపూర్ణ సహకారాన్ని అందిస్తాం అని అన్నారు. ఈ మహా ప్రతిజ్ఞ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఉదయభాను, ఖాదర్, సత్యం టి ఎన్ బి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## సిఎంఆర్ఎఫ్ పేదలకు వరం: మంత్రి సబితా ఇంద్రారెడ్డి

సరూర్ నగర్, వార్త మిర్రర్ : ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు ఎంతగానో దోహదపడుతుందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీమతి సబితా ఇంద్రా రెడ్డి అన్నారు. సరూర్ నగర్ డివిజన్ పరిధిలోని భగత్ సింగ్ నగర్ కాలనీ నివాసి ఎం. రాములు కు గుండె కి సంబందించిన ఆపరేషన్ కొరకు ముందస్తుగా సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రెండు లక్షలు యాభై వేల రూపాయల ఎల్ ఓ సినీ ఆమె అందజేశారు . ఈ ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... అనారోగ్యంతో బాధపడుతున్న వారికి, ముఖ్యమంత్రి సహాయనిధి అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం టి ఆర్ ఎస్ పార్టీ యూత్ వింగ్ అధ్యక్షులు లోకసాని కొండల్ రెడ్డి, సరూర్‌నగర్ డివిజన్ సీనియర్ నాయకులు ధర్పల్లి అశోక్ , డివిజన్ బిసి సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కడారి రాజు యాదవ్ , ఫయాజ్ , మాదారం వెంకటేష్ , తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా హిందీ భాష దినోత్సవం

హుజూర్ నగర్ సెప్టెంబర్ 14 వార్త మిర్రర్ ప్రతినిధి : హుజూర్ నగర్ పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో హిందీ భాష దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వెంకటరమణారావు మాట్లాడుతూ భారత జాతీయ ఉద్యమంలో మొత్తం భారతదేశాన్ని ఏకతాటిపై నడిపించేందుకు హిందీ భాష ఆనాడు దోహత పడిందని అన్నారు. గాంధీజీ స్ఫూర్తితో 1949 సెప్టెంబర్ 14 న హిందీని కేంద్ర ప్రభుత్వ అధికార భాషగా గుర్తిస్తూ రాజ్యాంగంలో పొందుపరిచారని తెలిపారు. ఈ సందర్భంగా కేక్ ను కట్ చేసి విద్యార్థులకు మిఠాయిలను పంచారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో హిందీ హెచ్వోడీలు సబీనా, షేక్ మస్తాన్ వలి, ప్రేమ్ సాగర్, శ్రీనివాస రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## అంగన్వాడి ఆధ్వర్యంలో పోషణ మాస అక్షరాభ్యాస కార్యక్రమం :: రాధ

దేవరకొండ సెప్టెంబర్ 14 వార్త మిర్రర్ : దేవరకొండ మండలం యాల్లరెడ్డి బాయిలో బుధవారం నాడు పోషణ మాసంలో భాగంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామసర్పంచ్ ఏం.శ్రీనివాస్ అధ్యక్షన పోషణ మాస కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ ఎన్.రాధా మాట్లాడుతూ పిల్లల పెరుగుదల పర్యవేక్షణ తల్లులకు పోషక విలువల గురించి వివరించడం జరిగింది. పోషక విలువలు గల ఆహారాన్ని తప్పకుండా ప్రతి ఒక్కరూ తీసుకోవాలని ఆమె అన్నారు. దేవరకొండ బ్లాక్ కోఆర్డినేటర్ అంతయ్య ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు తల్లిదండ్రుల సమక్షంలో అక్షరాభ్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిసి శంకర్ అంగన్వాడి టీచర్లు తల్లులు హాజరయ్యారు .

# పేదలను అన్ని విధాల ఆదుకుంటున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్

**మన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం...**

**జగద్గిరిగుట్టలో 1053 మందికి పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యే కేపి వివేకానంద్**



వార్త మిర్రర్ సెప్టెంబర్ 14 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జగద్గిరిగుట్ట 126 డివిజన్ కు చెందిన 1053 మంది లబ్ధిదారులకు నూతనంగా మంజూరైన ఆసరా పింఛన్ కార్డులను ఈరోజు ఎమ్మెల్యే కేపి వివేకానంద్ గారు జగద్గిరిగుట్టలోని ఓ ఫంక్షన్ హాల్ లో ముఖ్య అతిథిగా పాల్గొని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలు ఆత్మగౌరవంతో జీవించేలా సీఎం కేసీఆర్ గారు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, ఆసరా పింఛన్లు ఎంతో మందికి కొండంత భరోసానిస్తున్నాయని అన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తున్నదని పేర్కొన్నారు. 57 సంవత్సరాలు నిండిన పేదలందరికీ రాష్ట్ర ప్రభుత్వం ఆసరా పింఛన్లు అందిస్తుందన్నారు. రాష్ట్రంలోని పేదలను అన్ని విధాల ఆదుకుంటున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ గారని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్ గారికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో డిసీ ప్రశాంతి, స్థానిక డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రుద్ర అశోక్, సీనియర్ నాయకులు సయ్యద్ రషీద్, మారయ్య, వేణు యాదవ్, ఇందిరా గౌడ్, మెట్ల శ్రీనివాస్, కనుగంటి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ ప్రజల ఆశీర్వాదంతో బయలుదేరిన గ్రామ సర్పంచ్

**జాతీయస్థాయి సదస్సుకు మర్రిచెట్టుతండా సర్పంచ్ శ్రీను నాయక్**

దేవరకొండ సెప్టెంబర్ 14 వార్త మిర్రర్ : ఉత్తర ప్రదేశ్ లోని లక్నో లో జరిగే పంచాయితీ రాజ్ రూరల్ డెవలప్మెంట్ నేషనల్ కాన్ఫరెన్స్ సెమినార్ కి నల్గొండ జిల్లా నుండి మర్రిచెట్టుతండా గ్రామ సర్పంచ్ శ్రీను నాయక్ ఎన్నికయ్యారు. 15,16 వ తేదీలలో జరిగే సెమినార్ కు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల ప్రజాప్రతినిధులు హాజరవుతున్నారు. తెలంగాణ రాష్ట్రం సెమినార్ కి రంగారెడ్డి జెడ్పీఛైర్మెన్ అనిత రెడ్డి, మెదక్ ఎంపిపీ హరికృష్ణ,బూత్పూర్ ఎంపీపీ శేఖర్ రెడ్డి, మర్రిచెట్టు తండా సర్పంచ్ శ్రీను నాయక్ నల్గొండ, సర్పంచ్ రాంచంద్రరెడ్డి సూర్యాపేట,సర్పంచ్ ప్రత్యూష జనగామ జిల్లా,సర్పంచ్ మల్లారెడ్డి సిద్దిపేట జిల్లా,నారాయణ రెడ్డి నోడల్ ఆఫీసర్ తో మొత్తం 8 మంది ప్రత్యేక బృందంతో బయల్దేరారు. ఈ జాతీయ స్థాయి సెమినార్ కి ఎంపికైనందుకు గ్రామ ప్రజలకు, అధికారులకు సర్పంచ్ శ్రీను నాయక్ ధన్యవాదాలు తెలిపారు..అనంతరం వారు మాట్లాడుతూ అక్కడ జరిగే సెమినార్,కాన్ఫరెన్స్ ద్వారా వివిధ రాష్ట్రాల ప్రజాప్రతినిధులతో కలిసి చర్చించడం జరుగుతుంది. అనంతరం గ్రామపం చాయతీ ల నిర్వహణ,అభివృద్ధి, చేపట్టాల్సిన పనులు,సొంత ఆదాయం,వనరుల పెంపునకు తీసుకోవల్సిన జాగ్రత్తలు తదితర అంశములపై చర్చించనున్నారని ఆయన తెలిపారు..



# ఖిల్లాలో రూ.5కోట్లతో చేపడుతున్న పార్కు పనులు త్వరగతిన పూర్తి చేయాలి

**పార్కు నిర్మాణ పనులలో నాణ్యత పాటించాలి**

**పార్కులతో ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం**

**దశలవారీగా పట్టణంలో అన్ని వార్డులలో మినీ పార్కులు : ఎమ్మెల్యేరవీంద్రకుమార్**

దేవరకొండ సెప్టెంబర్ 14 వార్త మిర్రర్ : దేవరకొండ ఖిల్లాలో రూ.5కోట్లతో చేపడుతున్న పార్కు పనులు త్వరగతిన పూర్తి చేయాలి శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.బుధవారం దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పార్కు మ్యాపును ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ......పార్కు నిర్మాణ పనులలో నాణ్యత పాటించాలి అని ఆయన చెప్పారు.దశలవారీగా పట్టణంలో అన్ని వార్డులలో మినీ పార్కులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.పార్కులతో ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం లభిస్తుంది అని ఆయన అన్నారు.పట్టణ ప్రగతితో పట్టణాల అభివృద్ధి జరుగుతుంది అని ఆయన తెలిపారు.పౌరుల యొక్క ప్రాథమిక అవసరాలను తీర్చడమే ప్రభుత్వం లక్ష్యం అని ఆయన అన్నారు.గతంలో ఎన్నడూ లేనంతగా మున్సిపాలిటీలకు ప్రభుత్వం అధిక నిధులు మంజూరు చేయడం జరుగుతుంది అని ఆయన గుర్తు చేశారు.పట్టణాన్ని ప్రగతి పథంలో నడిపేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, ఏఈ రాజు,తదితరులు పాల్గొన్నారు.



# పేదింటి ఆడపడుచులు పెళ్లిళ్లకు కళ్యాణ లక్ష్మీతో లక్ష రూపాయలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ

**తెలంగాణ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దపీట**

**ఆడబిడ్డ పెళ్లికి ప్రభుత్వ సహాయం**

**మహిళా సంక్షేమానికి పాటుపడిన ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్**

**ఏ సర్కారు పేదింటి ఆడబిడ్డలను ఆదుకోలేదు**

**అభాగ్యులకు అండగా...ఆర్థిక భరోసా గా సీఎం సహాయ నిధి**

**పేద ప్రజల చెంతకు కార్పొరేట్ వైద్యం**

**సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలి:**

**దేవరకొండ శాసన సభ్యులు రవీంద్ర కుమార్**



దేవరకొండ సెప్టెంబర్ 14 వార్త మిర్రర్ : పేదింటి ఆడపడుచులు పెళ్లిళ్లకు కళ్యాణ లక్ష్మీతో లక్ష రూపాయలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ అని దేవరకొండ శాసన సభ్యులు రవీంద్ర కుమార్ అన్నారు.బుధవారం దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 7మందికి రూ.7లక్షల చెక్కులను ,చీరలను,20మంది లబ్ధిదారులకు రూ.3.20లక్షల సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.......సీఎం కేసీఆర్ మహిళల కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారు అని ఆయన గుర్తు చేశారు.ఆడబిడ్డ పెళ్లికి సహాయం%ౌా%పుట్టిన బిడ్డ నుండి ఇంటికీ చేర్చేవరకు దేశంలో మహిళలకు ఎక్కడ లేని విధంగా తెలంగాణాలో పథకాలు అమలు అవుతున్నాయి అని ఆయన అన్నారు.టిఆర్ఎస్ ప్రభుత్వం పథకాలు దేశానికి ఆదర్శం అని ఆయన అన్నారు.రాష్ట్ర ప్రజలకు టిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది అని అన్నారు.అభివృద్ధి లో, సంక్షేమంలో టిఆర్ఎస్ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు.ప్రభుత్వం చేసే ప్రతి సంక్షేమ ఫలం ప్రజలకు సమృద్ధిగా అందుతున్నాయని అని అన్నారు.పేదింటి ఆడపడుచులు పెళ్లిళ్లకు లక్ష రూపాయలు ఇవ్వడం జరిగింది అని ఆయన గుర్తు చేశారు. అభాగ్యులకు అండగా...ఆర్థిక భరోసా గా సీఎం సహాయ నిధి అని ఆయన అన్నారు.పేద ప్రజల చెంతకు కార్పొరేట్ వైద్యం ప్రభుత్వం అందిస్తుంది అని ఆయన అన్నారు.సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తూ దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం టిఆర్ఎస్ ఆయన అన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందజేస్తున్న ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని ఆయన అన్నారు. పుట్టుక నుండి వృద్ధాప్యం వరకు అనేక సంక్షేమ పథకాలను కెసిఆర్ నాయకత్వంలో అమలు చేస్తున్నామని అన్నారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని ఆయన తెలిపారు. అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తున్నామని ఆయన తెలిపారు. మహిళా సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేశారని,మీ అందరి దీవెనలు కేసీఆర్పై టీఆరెస్ పార్టీపై ఉంచాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో గోపిరాం,ఎంపీపీ నల్లగసు జాన్ యాదవ్,జడ్పీటీసీ మరుపాకుల అరుణసురేష్ గౌడ్,వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్ గౌడ్,రైతు బంధు అధ్యక్షుడు శిరందాసు కృష్ణయ్య,టిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు,టిఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు బోడ్డుపల్లి కృష్ణ,అవిరినేని గోపాల్ రావు,వాడిత్య బాలు,సర్పంచ్ నోముల మల్లేష్,అర్వపల్లి నర్సింహ,రమావత్ తూలిసిరామ్,తహసీల్దార్ జివి యన్ రాజు,డిప్యూటీ తహసీల్దార్ స్వప్న, సీనియర్ ఆసిస్టెంట్ నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా విమోచన దినం జరపాలి : వీరెల్లి చంద్రశేఖర్

దేవరకొండ సెప్టెంబర్ 14 వార్త మిర్రర్ :భారతీయ జనతా పార్టీ దేవరకొండ పట్టణ శాఖ ఆధ్వర్యంలో పత్రిక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పత్రికా సమావేశంలో బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు వీరేల్లి చంద్రశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా విమ్మోచన దినం జరపాలని, దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు తెలంగాణ ప్రాంతం భారతదేశంలో చేరకుండా స్వతంత్రంగా ఉంటానని హైదరాబాదు ఏడో నిజాం తెలంగాణ ప్రాంతాన్ని వంచనతో పాకిస్తాన్లో చేర్చడానికి కుయుక్తులు పన్నుతు తెలంగాణ ప్రజలను బయభ్రాంతులకు గురిచేయడానికి కాశీం రిజ్వీ నేతృత్వంలోని రాజకారు సైన్యం తెలంగాణ ప్రజలపై సాగించిన దుర్మార్గాలకు వ్యతిరేకంగా తమ మాన ప్రాణాలను ఫణంగా పెట్టి పోరాటం చేస్తున్న తెలంగాణ ప్రజల వీరోచిత పోరాటానికి మద్దతుగా నాటి హోంమంత్రి సర్దార్ వల్లబాయ్ పటేల్ ఆపరేషన్ పోలో తో సైనిక చర్య చేపట్టి నిరంకుశ నిజాం మెడలు వచ్చి తెలంగాణాను భారతదేశంలో విలీనం చేయడం జరిగింది. తెలంగాణ ప్రజలు విలీనం కొరకు సాగించిన పోరాటాన్ని అవమానపరిచే విధంగా నేటి టిఆర్ఎస్ ప్రభుత్వం సమైక్యత దినంగా జరుపుతమని పోరాటాల తెలంగాణ రాష్ట్రాన్ని అవమానపరిచే విధంగా వ్యవహరిస్తున్నారని. అందుకే కేంద్ర ప్రభుత్వం తెలంగాణ విలీనోత్సవ దినాన్ని అధికారికంగా నిర్వహిస్తున్నదని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చెన మోని రాములు దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జ్ కళ్యాణ్ నాయక్, పట్టణ అధ్యక్షులు గుండాల అంజయ్య,వస్కుల సుధాకర్,మల్లేష్ నాయక్,ఈడెం రవి,అప్పం అజయ్, కాసుల శంకరయ్య,మాధవి తదితరులు పాల్గొన్నారు..





## TRRS సూర్యాపేట జిల్లా కమిటీ నూతన నియామకాలు

వార్త మిర్రర్ సెప్టెంబర్ 14: సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ వసతి గృహంలో నూతన జిల్లా కమిటీ నియమించడం జరిగింది అందులో భాగంగా తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లాముఖ్యసలహాదారులుగా గూడెపు లక్ష్మీనర్సయ్య ను, జిల్లా యూత్ అధ్యక్షులుగా ఉల్లెందుల వెంకటేశ్వర్లు ను ,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా కొమరాజు అంజనేయులు ను ,చింతలపాలెం మండల యూత్ అధ్యక్షులుగా నేరెల్ల గోపి ను ,కితవారి గూడెం గ్రామ అధ్యక్షులుగా పాలెల్లి ముత్యయ్య ను నియమించినట్లు 14-9-2022 టిఆర్ఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక , రాష్ట్ర ముఖ్యసలహాదారులు నడిమింటి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు గూడెపు నాగలింగం చేతులమీదుగా వారికి నియామక పత్రం అందిజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా మీద నమ్మకంతో అప్పగించిన ఈ భాద్యతను శక్తివంతంగా కృషి చేసి అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. పలు సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తానని,ప్రభుత్వం దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కరించే విధంగా చూస్తానని తెలిపారు. తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర కమిటీ తరపున వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## నాకు లంచం వద్దు



హుజూర్ నగర్ సెప్టెంబర్ 14 వార్త మిర్రర్ ప్రతినిధి : పాలకీ డు మండలంలోని తహశీల్దారు కార్యాలయం లో పని చేసే ఆర్. ఐ చిలకరాజు నర్సయ్య నాకు లంచం వద్దు అని చొక్కా జేబుకు కార్డు పెట్టుకొని తోటి ఉద్యోగులకు సవాల్ విసురుతున్నారు.ఇది నియోజక వర్గ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది

## రాష్ట్రంలో రానున్నది బిజెపి ప్రభుత్వం అది మునుగోడు గెలుపు నుంచే మొదలవుతుంది: బిజెపి నేత నాటి మల్లేష్ గౌడ్



యాదాద్రి వార్త మిర్రర్ : రాష్ట్రం అన్ని వర్గాలు అన్ని ప్రాంతాలు అభివృద్ధి జరగాలంటే బిజెపి అధికారంలోకి రావాలి అన్నారు. మునుగోడు అభివృద్ధి చెందాలంటే రాజగోపాల్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్ముకుంటే "గొర్రెలు, "బర్రెలు, " చాపలు " తప్ప. మన ప్రాంతాలు అభివృద్ధి జరగదని అన్నారు. రాబోయే రోజుల్లో బిజెపి అధికారంలోకి వస్తుందని మునుగోడు నుంచే బిజెపి గెలుపు మొదలవుతుందని అన్నారు. బిజెపి నేత నాటి. మల్లేష్ గౌడ్



## పేదల పెద్ద కొడుకు కేసీఆర్

చందంపేట సెప్టెంబర్ 14 వార్త మిర్రర్ : చందంపేట మండలం చిత్రియాల గ్రామం లో బుధవారం ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన 2116/- పింఛన్ దారులు 2116/- ఇచ్చి పేదల కడుపు నింపుతున్న దేవుడు కేసీఆర్ అని పింఛన్ దారులు అన్నారు. ఈ సందర్భంగా దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ కు కృతజ్ఞతలు తెలుపుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు బోయాపల్లి రాములు గౌడ్, ఎరుకలి సత్యనారాయణ గ్రామ శాఖ అధ్యక్షుడు అప్పల రామలింగం, సూరయ్య, కేశవులు, యాదయ్య, సత్తయ్య, టిఆర్ఎస్వి మండల అధ్యక్షులు గుండె పవన్,శివ,సాయి, శ్రావన్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 24 గంటల వసతులు ఏర్పాటుచేసిన ఎమ్మెల్యే సునీత కు మోటకొండూరు ప్రజల ఘన సన్మానం

యాదాద్రి వార్త మిర్రర్ : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మోట కొండూరు మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 24 గంటల వసతులు ఏర్పాటు చేసిన ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ని మోట కొండూరు మండల ప్రజల తరఫున టిఆర్ఎస్ పార్టీ నాయకుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఎమ్మెల్యే సునీత కు ఘన స్వాగతం పలికి ఘన సన్మానం చేశారు

## బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా: సర్వోత్తమారెడ్డి



రేగొండ : వార్త మిర్రర్ : రేగొండ మండలంలోని రంగయ్యపల్లి గ్రామానికి చెందిన కాంతాల సర్వోత్తమ రెడ్డిని బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించినట్టు బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు పొలుసాని తిరుపతి రావు తెలిపారు. ఈ సందర్భంగా సర్వోత్తమ రెడ్డి మాట్లాడుతూ. నాపై నమ్మకంతో బాధ్యత అప్పగించిన, పార్టీ అభివృధికి జిల్లా రైతు సమస్యలపై పోరాటం చేస్తానని, తన నియమానికి సహకరించిన రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి రెడ్డి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపన్న , జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడునుతుల నిశిధర్ రెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు లింగంపల్లి ప్రసాద్ రావు , మండల అధ్యక్షుడు దాసరి తిరుపతి రెడ్డి , మెతుకుపల్లి బుచ్చి రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట మండల ప్రధాన కార్యదర్శ పెండల రాజు, నూనె శ్రీను తదితరులున్నారు.

# గణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పలువురికి సన్మానం

## పోలీస్ శాఖ ఆర్డిఓ దేవరకొండ మున్సిపాలిటీ ప్రత్యేక ధన్యవాదాలు



దేవరకొండ సెప్టెంబర్ 14 వార్త మిర్రర్ : దేవరకొండ పట్టణంలో అత్యంత వైభవంగా నిర్వహించిన గణేష్ నవరాత్రి ఉత్సవాలలో సహకరించిన దేవరకొండ పోలీస్ శాఖకు ఆర్డిఓ దేవరకొండ మున్సిపాలిటీ సిబ్బంది అధికారులకు దేవరకొండ గణేష్ ఉత్సవ కమిటీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు నీల రవికుమార్ మాట్లాడుతూ ఇటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీస్ శాఖ వారు కట్టుదిద్దామని భద్రతతో గణేష్ నవరాత్రులు సహకరించారు దేవరకొండ మున్సిపాలిటీ అధికారులు నిమజ్జనంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా దేవరకొండ డిఎస్పి మేక నాగేశ్వరరావును, సి ఐ శ్రీనివాసులును, దేవరకొండ ఆర్డిఓ గోపిరామ్ ను, దేవరకొండ మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య ను శాలువాలతో సత్కరించారు. పలు విభాగాల్లో పని చేసిన వారిని కూడా ఈ సందర్భంగా సత్కరించడం జరిగింది. నక్క వెంకటేష్ గాజుల రాజేష్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## 9వ వార్డు శోభాయాత్రలో పాల్గొన్న వెంకటేష్‌గౌడ్

దేవరకొండ సెప్టెంబర్ 14 వార్త మిర్రర్ :: దేవరకొండ పట్టణంలోని 9వ వార్డు ఏర్పాటుచేసిన గణేష్ వద్ద 9 వార్డ్ కౌన్సిలర్ హనుమంతు వెంకటేష్ గౌడ్, ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11 రోజులు ప్రత్యేక పూజలు అందుకున్న గణనాధునికి సహకరించిన కమిటీ మెంబర్లకు ధన్యవాదాలు తెలిపారు. గణేష్ శోభయాత్ర లో పోలీసువారికి సహకరించాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ వారు టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు 9వార్డ్ కౌన్సిలర్ హనుమంతు వెంకటేష్ గౌడ్ ను శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలోటీఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు పున్న వెంకటేశ్వర్లు. నరేందర్,లక్ష్మణ చారీ, పెరికేటి భాస్కర్, నవీన్ నరేష్, రాజు,నాగరాజు,సాయి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# తెలంగాణ జాతీయ సమైక్యతా దినాన్ని ఘనంగా నిర్వహించాలి

## దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

దేవరకొండ సెప్టెంబర్ 14 వార్త మిర్రర్ :: ఈ నెల 16 నుండి 18 వరకు మూడు రోజుల పాటు జాతీయ సమైక్యత వజ్రోత్సవలను నిర్వహించుటకు ప్రభుత్వం నిర్ణయించిందని దేవరకొండ శాసన సభ్యులు, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ తెలిపారు.బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపు మేరకు రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో తెలంగాణ జాతీయ సమైక్యతా దినాన్ని ఘనంగా నిర్వహించేందుకు టీఆర్ఎస్ పార్టీ శ్రేణులు సమాయత్తం అవుతున్నాయని అన్నారు. ఏడాదిపాటు తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహించాలని మంత్రివర్గం తీర్మానించిందన్నారు.ఈనెల16న నియోజకవర్గ కేంద్రంలో విద్యార్థులు, యువతీ,యువకులు, మహిళలతో భారీ ర్యాలీలు తీస్తామని అన్నారు.దేవరకొండ పట్టణంలోని జడ్పీ హై స్కూల్ గ్రౌండ్ లో 15 వేల మంది భారీ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు.తెలంగాణ జాతీయ సమైక్యతా దినం సందర్భంగా ఈనెల 17న హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ జాతీయ పతాకావిష్కరణ చేస్తారని అన్నారు. అదే రోజున హైదరాబాద్‌లో నిర్మించిన బంజారా,ఆదివాసీ భవన్‌లను ప్రారంభిస్తారని అన్నారు. 18న స్వాతంత్ర్య సమరయోధులు, కవులు, కళాకారులకు సన్మాన సత్కారాలు నిర్వహిస్తారని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపు మేరకు తెలంగాణ స్ఫూర్తిని చాటేలా ఘనంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మూడు రోజుల పాటు నిర్వహించు



కార్యక్రమాలను విజయవంతం చేయాలని తెలిపారు.ఈ నెల 16న దేవరకొండ నియోజకవర్గ కేంద్రంలో 15 వేల మందితో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి 10 వేల సాధారణ జాతీయ పతాకాలు, 50 పెద్ద జాతీయ పతాకాలు పంపిణీ చేస్తామని, వీటిని ర్యాలీ సందర్భంగా రెపరెపలాడే విధంగా చూడాలని తెలిపారు. ఎస్టీలను హైదరాబాద్ తరలించే సమయంలో మండల హెడ్ క్వార్టర్ నుండి ఆర్టీసీ బస్సుల్లో తరలించాలని, త్రాగునీరు, ఆహార ఏర్పాట్లు చేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో గోపిరాం,ఎంపీపీ నల్లగసు జాన్ యాదవ్,జడ్పీటీసీ మరుపాకుల అరుణసురేష్ గౌడ్,వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్ గౌడ్,రైతు బంధు అధ్యక్షుడు శిరందాసు కృష్ణయ్య,కమిషనర్ వెంకటయ్య,తహసీల్దార్ జివి యన్ రాజు,ఏఈ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెవైఎం ఆధ్వర్యంలో మునుగోడు నియోజకవర్గంలో బైక్ ర్యాలీ



చౌటుప్పల్ వార్త మిర్రర్: సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకత్వం సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్లో విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించారు అందులో భాగంగా సెప్టెంబర్ 13 నుండి 17 వరకు బిజెపి బిజెవైఎం వివిధ శాఖల ఆధ్వర్యంలో పలు రకాల కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా బుధవారం రోజున తెలంగాణ వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో బీజేవైఎం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగినది మునుగోడు నియోజకవర్గం చౌటుప్పల్ కేంద్రంలో బీజేవైఎం ఆధ్వర్యంలో తంగడపల్లి గ్రామం నుండి చౌటుప్పల్ లక్కారం మీదుగా భారీ బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగినది తెలంగాణ విమోచన కోసం పోరాడిన అమరవీరులకు నివాళు లర్పించడం జరిగినది తెలంగాణ సాధన కోసం అమరులైన వారి ఆశయ సాధన కోసం పోరాడాలని ఆశయ సాధన కోసం బిజెపి అనేక కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర స్టడీ సర్కిల్ కన్వీనర్ రెండు భాస్కర్ బీజేవైఎం రాష్ట్ర క్రీడా కన్వీనర్ ఆలే చిరంజీవి, చింతకింది కిషోర్,దుర్క కృష్ణ, జక్కల రాజు,మానుక వెంకట్ రెడ్డి,మునగాల రాజశేఖర్ రెడ్డి, పాలెం వెంకటేష్,వినయ్ రెడ్డి, పబ్బు వంశీ,సుధాకర్ రెడ్డి, భాస్కర్,శరత్,రాజ్,కమల్, నరేష్,మలిగే రవి,సామ మహేందర్ రెడ్డి,కిరణ్,విజయ్, వెంకట్ రెడ్డి,గౌతమ్ తదితరులు పాల్గొన్నారు

## వృద్ధుడికి అండగా నిలిచిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి



వార్త మిర్రర్ గుండూర్ : కల్వకుర్తి మండలం గుండూరు గ్రామానికి చెందిన హమీద్ అనే వృద్ధుడికి పేగు సంబంధించిన సర్జరీ కావడంతో ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో గుండూరు మాజీ సర్పంచ్ వెంకటయ్య ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి దృష్టికి తీసుకరావడంతో తక్షణ సహాయంగా 5,000 రూపాయలను ఆర్థిక సాయం చేశారు... కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోరటి వెంకటయ్య, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు అవ గణేష్, హసన్ రామకృష్ణ, షఫీ బాబా,గ్రామస్తులు పాల్గొన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం కోసం ఐక్యత ఫౌండేషన్ అన్ని విధాల సహాయ సహకారాలు అందజేస్తుందని ఐక్యత. ఫౌండేషన్ చైర్మన్ ఎన్ఆర్ఐ. సుంకిరెడ్డి. రాఘవేందర్ రెడ్డి అన్నారు . పేద ప్రజల అభివృద్ధి కోసం ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తూ వారికి అండగా నిలుస్తానని అన్నారు. వెల్దండ మండలం పోచమ్మ గడ్డ తండాకు చెందిన శంకర్ వికలాంగుడు. భార్య కూడా లేదు. తన కొడుకు సాత్విక్ ను ప్రైవేటు పాఠశాలకు పంపే స్తోమత లేక ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తున్నాడు. శంకర్ వికలాంగుడు కావడంతో కుటుంబ పోషణ భారమైంది. శంకర్ పరిస్థితి గురించి తెలుసుకున్న రాఘవేందర్ రెడ్డి రూ .5వేలు ఆర్థిక. సాయం చేశారు. విద్యార్థి చదువుకు కుటుంబానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఆర్థిక సాయం అందజేసిన వారిలో పోచమ్మ గడ్డ తండా సర్పంచ్ పంతుల, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు జయరాం, మున్నా, చంద్రశేఖర్, జగన్, రమేష్, తదితరులు పాల్గొన్నారు

## బండి సంజయ్ పాదయాత్రతో టీఆర్ఎస్ నేతలకు దడ - మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



వార్త మిర్రర్ సెప్టెంబర్ 14: కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో బండి సంజయ్ పాదయాత్రతో టీఆర్ఎస్ నాయకుల గుండెల్లో దడ పుట్టిందని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నేత కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. గాజులరామా రంలోని సౌజన్య గార్డెన్ లో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో బండి సంజయ్ పాదయాత్రను విజయవంతం చేసిన బీజేపీ శ్రేణులకు, ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో బండి సంజయ్ పాదయాత్ర ప్రభంజనాన్ని సృష్టించిందని పేర్కొన్నారు. పాదయాత్రలో ప్రజలు బండి సంజయ్ గారికి బ్రహ్మరథం పట్టరాని తెలిపారు. బండి సంజయ్ పాదయాత్రతో కేసీఆర్ దిగివచ్చి అసెంబ్లీలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గురించి మాట్లాడారని అన్నారు. ఎమ్మెల్యే వివేకానంద ప్రజాసమస్యలు గాలికి వదిలేసి, అసెంబ్లీలో బండి సంజయ్ గారిని విమర్శించడమే పనిగా పెట్టుకున్నారు. కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేవలం కేసీఆర్ మెప్పు పొందేందుకె బీజేపీ పై విమర్శలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే నియోజకవర్గ సమస్యలు పట్టించుకొని, ప్రజా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకపోతె ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని పేర్కొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఒక సైనికుడిలా పని చేస్తా

చౌటుప్పల్ వార్త మిర్రర్: మునుగోడు నియోజకవర్గంలో అన్ని పార్టీల కంటే ముందే కాంగ్రెస్ పార్టీ టికెట్ ప్రకటించింది ఈ నియోజకవర్గంలో పాల్వాయి గోవర్ధన్ రెడ్డి చేసిన సేవలు మునుగోడు నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తాయని కాంగ్రెస్ పార్టీ దామెర గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పునూతల నరసింహ అన్నారు ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలిస్తే నే భవిష్యత్తులో రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి రావడానికి దాహోదపడుతుందని అన్నారు కావున నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త బార్డర్లో ఒక సైనికుడు ఎలాగైతే పనిచేస్తున్నారు నియోజకవర్గం లో పార్టీ గెలుపు కోసం అలాగే పని చేయాలని కోరారు అలాగే బిజెపి ప్రభుత్వంలో గ్యాస్ ధరలు ఎలా పెరిగాయో ప్రజలు గమనించాలని ప్రతి పేదవాడి అకౌంట్లో 15 లక్షల ఏస్తానన్న మోదీ వాగ్దానం ఏమైందని దీనిని ప్రజలు గమనించాలని తెలిపారు ఈ బిజెపిని టిఆర్ఎస్ పార్టీని ఎదుర్కోవాలంటే ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తేనే భవిష్యత్తులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని ఎదుర్కోవడానికి ప్రజలు తీర్పునిచ్చినట్టు అవుతుందని తెలిపారు

# మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధికె చేపల పంపిణీ

## ముదిరాజుల కు అండగా ప్రభుత్వం
## పండగలా చేపల పంపిణీ: మంత్రి తలసాని శ్రీనివాస్



మునుగోడు.వార్త మిర్రర్ : మత్స్యకారుల కుటుంబాలను ఆర్థిక అభివృద్ధి చేసేందుకే ప్రభుత్వం ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం చేపట్టిందని మత్స్య పాడి పశు సంవర్ధక శాఖ మాత్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని కిష్టాపురం గ్రామంలోని పెద్ద చెరువులు ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రి జగదీశ్వర్ రెడ్డి తో కలిసి చేప పిల్లలను చెరువులో వదిలారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మత్స్యకారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా చెరువులు కుంటలు ప్రాజెక్టులు రిజర్వాయర్లలో చేప పిల్లలను ఉచితంగా పంపిణీ ప్రభుత్వం చేస్తోందన్నారు. 43 వేల కోట్లతో చేప పిల్లల పంపిణీ కి ముఖ్యమంత్రి దృఢనిశ్చయంతో ఉన్నారన్నారు. మత్స్యకారులకు మౌలిక సదుపాయాలు కల్పించే క్రమంలో మత్స్యకార భవనాలు నిర్మించనున్నా మని వెల్లడించారు. చేపలు విక్రయించడానికి 75 శాతం సబ్సిడీతో ద్విచక్ర నాలుగు చక్రాల వాహనాలు పంపిణీ చేస్తున్నామన్నారు తెలంగాణ రాష్ట్రం మత్స్యసంపద లు అభివృద్ధి సాధించడమే కాకుండా వినియోగంలోనూ పురోగతి లో ఉందన్నారు ముదిరాజ్ కుటుంబాలలో 18 ఏళ్ళు నిండిన వారికి సొసైటీలో సభ్యత్వం కల్పించాలని సూచించారు రాష్ట్ర విద్యుత్ శాఖ మాత్యులు గుంట కండ్ల జగదీశ్వర్రెడ్డి మాట్లాడుతూ మత్స్యకారులు గతంలో అనేక సమస్యలతో సతమతమయ్యే వారని కానీ ఇప్పుడు ప్రభుత్వం అండగా నిలిచి వారి ఆర్థిక తోడ్పాటు చర్యలు తీసుకోవడం హర్షించదగ్గ విషయం అన్నారు దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో చేప పిల్లల పంపిణీ చేస్తోందని పేర్కొన్నారు మత్స్యకారులకు చెరువులపై హక్కులను కల్పించిన ఏకైక ప్రభుత్వం టీఆర్ఎస్ దే అన్నారు ఉమ్మడి రాష్ట్రంలో చేపపిల్లలు కొనే ఆర్థిక పరిస్థితి లేక మత్స్యకారులు ఎన్నో ఇబ్బందులు పడేవారని గుర్తుచేశారు స్వరాష్ట్రంలో వంద శాతం రాయితీతో చేప పిల్లల పంపిణీ చేస్తున్నట్లు వివరించారు ఎమ్మెల్సీ బండ ప్రకాష్ మాట్లాడుతూ మత్స్యకారులు ప్రభుత్వం చేపట్టిన ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు ఈ సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా 80 కోట్ల 69 లక్షల చేప పిల్లల పంపిణీ కి ప్రణాళికలు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు తెలంగాణ ప్రజల వృత్తి జీవితాల పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్కు పూర్తి అవగాహన ఉందన్నారు ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ ఫిష్ అండ్ గోట్ డెవలప్మెంట్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ డి ఎల్ డి ఏ చైర్మన్ మోతే పిచ్చిరెడ్డి మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి జిల్లా మత్స్యశాఖ అధికారి ఎం వెంకయ్య ఎంపీడీవో వై శ్రీనివాస్ రెడ్డి ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్ మండల పార్టీ అధ్యక్షుడు బండా పురుషోత్తం రెడ్డి సర్పంచ్ నందిపాటి రాధా రమేష్ తదితరులు పాల్గొన్నారు

# చెరువులో చేప పిల్లలు విడుదల చేసిన మంత్రులు

## తెలంగాణ రాష్ట్ర గంగపుత్ర ఐక్య కార్యాచరణ సమితి చైర్మన్ దీటి మల్లయ్య

నిఘా ప్రతినిధి, వార్త మిర్రర్ : నల్గొండ జిల్లా, మునుగోడు శాసనసభ నియోజక వర్గం, కిష్టాపూర్ గ్రామంలోని చెరువులో ఉచిత చేప, రొయ్యల విడుదల కార్యక్రమం మత్స్య శాఖా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మత్స్య శాఖా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, విద్యుత్ శాఖా మంత్రి జగదీశ్వర్ రెడ్డి హాజరై చేపల విడుదల చేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఎం.పి. బడుగుల లింగయ్య యాదవ్,తెలంగాణ రాష్ట్ర గంగపుత్ర ఐక్య కార్యాచరణ సమితి చైర్మన్ దీటి మల్లయ్య, ఎం.ఎల్.సి. బండ ప్రకాష్ ల చేతుల మీదుగా కూడ మంత్రి తలసాని ప్రత్యేకంగా చేపలు విడుదల చేయించడం విశేషం. సమన్వయ కమిటీ సభ్యులు దేశబోయిన రఘు, కైరంకొండ యాదగిరి, పాక మధుసూదన్, నల్గొండ జిల్లా టీజీస్ అధ్యక్షుడు ఇటికెల సతీష్, జిల్లా యూత్ ప్రెసిడెంట్ ప్రణీత్, ప్రధాన కార్యదర్శి ప్రసన్న కుమార్, ఉమ్మడి నల్గొండ జిల్లా మునుగోడు నియోజక వర్గం పరిధిలోని ఏడు మండలాలలోని గంగపుత్ర సొసైటీల అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు, మహిళా సహకార సంఘం సభ్యులు, యువత, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# సీఎం కేసీఆర్‌కు రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్ తరఫున కృతజ్ఞతలు

## రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ ప్రధాన కార్యదర్శి ఎడమ సత్యం



తెలంగాణ రాష్ట్రంలో ప్రజారాంజక పాలన కొనసాగుతుందని రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్ ప్రధాన కార్యదర్శి, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడమ సత్యం అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావు నేతృత్వంలో మున్సిపల్ చట్టానికి సవరణ చేస్తూ, నిబంధనలు చేయడం అభినందనీయమని ఎడమ సత్యం అన్నారు. మంగళవారం హైదరాబాదులోని రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్ ఫోరం ఆధ్వర్యంలో సీ.ఎం కేసీఆర్ కు, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు, మున్సిపల్ శాఖ మాత్యులు కల్వకుంట్ల తారక రామారావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్ ప్రధాన కార్యదర్శి ఎడమ సత్యం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర శాసనసభలో మున్సిపల్ యాక్ట్ లోని చైర్మన్ ల అవిశ్వాస తీర్మానాన్ని మూడు సంవత్సరాల నుండి, నాలుగు సంవత్సరాల వరకు పొడిగించడం అభినందనీయం అన్నారు. చట్టం ముసుగులో కొందరు అప్రజాస్వామ్యానికి పాల్పడే చర్యకు పూనుకుంటున్నారనీ అన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నిరుపేదల జీవితాలలో వెలుగు రేఖలు నింపిన ఘనత సీ.ఎం కేసీఆర్ కే దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం రాష్ట్ర మున్సిపల్ చైర్మన్ ల ఫోరం ఆధ్వర్యంలో ఎడమ సత్యమును రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ శాలువా, పూలబోకే ను అందజేసి ఘనంగా సత్కరించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ సభ్యులు పాలుపంచుకొని మరింత ముందుకు వెళ్లడానికి తమ వంతుగా కృషి చేస్తామని కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడమ సత్యం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఏండ్లు గడుస్తున్నాయి.. కానీ అభివృద్ధికి నోచుకోని రాచకొండ

## రాచకొండ రాచప్ప సమితి అధ్యక్షులు బద్దుల కృష్ణ కుమార్‌యాదవ్



సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : గతంలో రాచకొండ ప్రాంతాన్ని పర్యటించిన తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ గతంలో రాచకొండ అభివృద్ధిపై చేసిన వాగ్దానాలను నిలబెట్టుకోవాలని రాచకొండ చారిత్రక పర్యావరణ పర్యాటక రాజప్ప సమితి అధ్యక్షులు బద్దుల కృష్ణ కుమార్ యాదవ్ కోరారు.ఆయన మాట్లాడుతూ కెసిఆర్ రాచకొండలో ఫిలిం సిటీ చేస్తానని రాచకొండ ను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చి నేటికి 7 ఏళ్లు గడుస్తున్నా ఇప్పటివరకు ఎలాంటి అభివృద్ధి జరగలేదు శివన్న గూడెం చర్లగూడెం ప్రాజెక్టు ద్వారా రాచకొండకు లిఫ్ట్ ద్వారా నీళ్లు అందిస్తామని అన్నారు ప్రాంతంలో ఉన్న కరువు కాటకాలలో విలవిలలాడుతున్న రైతులను కాపాడుకోవడంతో పాటు అక్కడ ఉన్న ఫ్లోరైడ్ భూతాన్ని తరిమివేస్తానని చెప్పారు. ఇప్పటికీ నెరవేరలేదు శివన్నగూడెం ప్రాజెక్టు అసలే పూర్తికాలేదని పేర్కొన్నారు. అదేవిధంగా స్థానికంగా గతంలో మాజీ ఎమ్మెల్యేలు రాచకొండ లోని రైతుల భూ సమస్యలను పోడు భూముల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.రాచకొండ శివాలయం గుడి కట్టించి అభివృద్ధి చేస్తామని చెప్పారు.కానీ ఇప్పటివరకు ఏదీ జరగకుండా మారుతున్న ఎమ్మెల్యేలు మరిచిపోయారు అని అన్నారు. మునుగోడు లో పోటీ చేయబోతున్న పార్టీలతో పాటు గతంలో రాచకొండ మునుగోడు ప్రాంతాలలో సమస్యలను పరిష్కారం చూపాలని రాచకొండలో ఆలయాలకు భూములు కేటాయించి అక్కడ ఉన్న ఆలయాలకు పోయే రోడ్లను మరమ్మత్తులు చేసి మంచినీరు వసతులు కల్పించాలని ఆయన కోరారు

## డిజిటల్ సేవలకు భారత్ ముఖ్య కేంద్రం

ముంబై: ప్రపంచవ్యాప్తంగా ఉన్న తమ కస్టమర్లు డిజిటల్ పరివర్తనానికి వీలుగా సేవలు అందించేందుకు భారత్ కీలక కేంద్రంగా ఉంటుందని సీమెన్స్ ప్రకటించింది. పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు, రవాణా, విద్యుదుత్పత్తి, విద్యుత్ సరఫరా తదితర రంగాలకు సీమెన్స్ సేవలు అందిస్తుంటుంది. భారత్‌లోని సంస్థ డెవలప్‌మెంట్ సెంటర్‌లో 6,000 మంది సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఈ సంస్థ యాక్సెలరేటర్ పేరుతో కొత్త ప్లాట్‌ఫామ్‌ను భారత్‌లో ప్రారంభించింది. డిజిటల్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐవోటీ) ఆధారిత సేవలను ఈ కేంద్రం ద్వారా అందించనుంది. ప్రపంచవ్యాప్తంగా సీమెన్స్ యాక్సెలరేటర్‌ను అమలు చేయడంలో భారత్ కీలక పాత్ర పోషిస్తుందని సంస్థ తెలిపింది.

## ఐటీ షాక్, నష్టాల్లో మార్కెట్లు, అయినా పటిష్టంగానే

ముంబై: దేశీయ స్టాక్‌మార్కెట్లు నష్టాల్లో కొనసాగుతున్నాయి. ఆరంభం నుంచీ అమ్మకాలఒత్తిడిని ఎదుర్కొంటున్న సూచీలు అదే ధోరణిలో ఉన్నాయి. సెన్సెక్స్ ప్రస్తుతం 202 పాయింట్లు కుప్పకూలి 6068 వద్ద,నిఫ్టీ 56పాయింట్లు బలహీన పడి 18013 వద్ద కొనసాగుతున్నాయి. ఒక దశలో 700 పాయింట్లు పతనమై 60 వేల దిగువకు చేరింది.

## యూకో బ్యాంక్, మహీంద్రా ఒప్పందం

హైదరాబాద్: మహీంద్రా స్పోర్ట్స్ యుటిలిటీ వాహనాల (ఎస్‌యూవీ) కొను గోలుకు వివిధ ఆప్షన్లతో రుణాలు ఇచ్చేందుకు మహీంద్రా అండ్ మహీంద్రా (ఎం అండ్ ఎం), యూకో బ్యాంకులు ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఒప్పందానికి అనుగుణంగా బ్యాంకుకు ఉన్న 3,000కు పైగా శాఖల్లో మహీంద్రా అండ్ మహీంద్రా ఎస్‌యూవీలను కొనుగోలు చేయడానికి రుణాలు ఇస్తాయి. రుణాలు తీసుకునే వారికి ప్రీ పేమెంట్ చార్జీలు వంటివి ఉండవని ఎం అండ్ ఎం వెల్లడించింది. ఉద్యోగులు, వ్యాపారులు, స్వయం ఉపాధి పొందుతున్న వారు వంటి అందరికీ రుణాలు ఇస్తామని యూకో బ్యాంకు ఈడీ ఇష్రాక్ అలి ఖాన్ తెలిపారు.



## రాజాపూర్ నూతన తహశీల్దార్‌గా రాంభాయి

వార్త మిర్రర్ జడ్చర్ల : రాజాపూర్ తహసిల్దారుగా వి. రాంబాయి మేడం బుధవారం బాధ్యతలు స్వీకరించారు. కలెక్టరేట్ లో తహసిల్దార్ గా విధులు నిర్వహిస్తున్న రాంబాయి బుధవారం నుండి రాజాపూర్ తాహసిల్దార్ గా విధులు నిర్వహిస్తున్నారు. గతంలో తహసిల్దారుగా పనిచేసిన తహశీల్దార్ శంకర్ కలెక్టరేట్ కార్యాలయంలో తాహసిల్దార్ గా విధులు సిబ్బంది తెలియజేశారు




## పాలమూరు నీళ్ల పోరు

వార్త మిర్రర్, పాలమూరు : పాలమూరు రంగారెడ్డి జిల్లాలపై ప్రాజెక్టులపై నిర్లక్ష్యం విడాలని పాలమూరు పెండింగ్ ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని వైయస్సార్ టిపి అధ్యక్షురాలు షర్మిల 24 గంటల నిరాహార దీక్షలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో వైయస్సార్ టిపి కల్వకుర్తి ఇంచార్జ్ చీమర్ల అర్జున్ రెడ్డి శేఖర్ నేత పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు




## కె కెరెడ్డి స్కూల్‌లో హిందీ భాషా దినోత్సవం

నాగర్ కర్నూల్ జిల్లా , తెలకపల్లి వార్త మిర్రర్ : నాగర్ కర్నూల్ జిల్లా తెలకపల్లి మండల కేంద్రం లో కె కె రెడ్డి స్కూల్ లో హిదీ భాష దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు సీనియర్ హిందీ పండితుడు పాషా మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటంలో దేశాన్ని ఒకే త్రాటిలో బందించుటకు ఒక బాషా అవసరము అయినది ఈ పని హిందీ వలనే సాధ్యం అయినది నేడు ప్రతి విద్యార్థి హిందీ తో పాటు ఎక్కువ భాషలు నేర్చుకోవలని హిదీ ద్వారా మనము సంపూర్ణ భారతదేశపు పరిచయని చక్కగా పొందగలుగుచున్నాం భారత రాజ్యాంగం 341(3)పేరాను సవరించి సెప్టెంబరు 14/1949 నా హిదీ అధికార భాషా గా పేరు ప్రఖ్యాతల ను కలిగించినది అప్పటి నుండి ప్రతి సం. సెప్టెంబర్14 వ తేదీన హిదీ దినోత్సవం జరుపుకుంటునమన్నారు అలాగే విద్యార్థులకు హిదీ లో ఉపన్యాస పోటీలు నిర్వహించారు పోటీలో పాల్గొనవారికి పాఠశాల ప్రిన్సిపాల్ డి ప్రభాకర్ బహుమతులు అందజేశారు మొదటి బహుమతి నహీం రెండోవ బహుమతి కె వర్షిత లకు అందించారు కార్యక్రమంలో పాషాకు విద్యార్థులు సాలువతో సన్మానించారు ఇట్టి కార్యక్రమంలో ప్రిన్సిపల్ డి ప్రభాకర్ హిందీ ఉపాధ్యాయులు జంగయ్య పర్వీన్ మిగతా ఉపాధ్యాయులతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు



## భాజపా కార్యాలయంలో ఘనంగా హిందీ దివస్

వార్తా మిర్రర్ హైదరాబాద్ : బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా హిందీ దివస్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా హిందీ పండిట్ అయిన బిజెపి రాష్ట్ర మైనార్టీ మోర్చా స్వచ్ఛభారత్ కన్వీనర్ అమీనా ను సత్కరించారు. అమీనా మాట్లాడుతూ... భాష అన్నది ప్రజల మధ్య ఉన్న అంతరాన్ని దూరం చేస్తుందని, ఇరువురు ఒకరి అభిప్రాయాలను మరొకరి తో పంచుకోవడానికి భాష ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో అప్సర్ పాషా, మహమ్మద్ ముజీబ్, ఇసాక్ రాజా, సైఫుల్లా, సైదులు, భాస్కర్, మహమ్మద్ సర్వర్ తదితరులు పాల్గొన్నారు.





## తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం(ఐజేయు) ఆధ్వర్యంలో మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ద్వితీయ మహాసభలు

వార్త మిర్రర్ సెప్టెంబర్ 14, తుముకుంట మున్సిపాలిటీ : ప్రత్యేక రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించిన జర్నలిస్టుల సంక్షేమం, హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరించాయని, వీటి కోసం జర్నలిస్టు సంఘాలు పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని టియుడబ్ల్యూజే ఐజేయు జాతీయ కార్యదర్శి నరేందర్ పేర్కొన్నారు. ఆత్మ అభిమానం నిలబెట్టుకుని జర్నలిస్టుల సంక్షేమం కొరకు పాటుపడుతున్న ఏకైక యూనియన్ టియుడబ్ల్యూజే ఐజేయు జర్నలిస్టుల సంఘమని రాష్ట్ర కార్యదర్శి విరహత్ అలి అన్నారు. జర్నలిస్టులకు సంక్షేమ పథకాలను ప్రభుత్వమే ఇవ్వాలని ఐజేయూ రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణ తెలిపారు. బుధవారం మేడ్చల్ జిల్లా తుముకుంట మున్సిపాలిటీలో మొగుళ్ళ వెంకటరెడ్డి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన టీయూడబ్ల్యూజే ఐజేయు మేడ్చల్ జిల్లా మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరై ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ఐజేయు రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణ, జిల్లా అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బాలరాజు, జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మల్కయ్య, జర్నలిస్ట్ శంకర్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కిషన్ రెడ్డి, జాతీయ కార్యదర్శి నరేందర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మరాటి రవి, రాష్ట్ర కోశాధికారి మహిపాల్ రెడ్డి, కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కే శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పి సాయిబాబా, కోశాధికారి పి శేషారెడ్డి, కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ సభ్యులు, కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎమ్. ఎ. కరీం, దామోదర్ రెడ్డి నరసింహ నవీన్ రెడ్డి, వెంకట్రావు, యెల్లంకొండ జయకుమార్ గుప్తా, జిల్లాలోని వివిధ మండలాల జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు.



## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించిన అభిమన్యురెడ్డి

వార్త మిర్రర్ జడ్చర్ల : రాజాపూర్ మండలంలోని మండలంలోని మోత్కూలకుంటా తండా కేతవత్ మన్ని(50) అనారోగ్యంతో మరణించడం జరిగింది. మృతికి సంతాపం తెలిపిన TRS పార్టీ యువనేత చించోడ్ అభిమన్యురెడ్డి అంత్యక్రియల ఖర్చులకోసం కుటుంబ సభ్యులకు 5000/-ఆర్థిక సహాయాన్ని యువసేన నాయకుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రవినాయక్, వార్డ్ మెంబెర్ రామచందర్ నాయక్, వార్డ్ మెంబెర్ పార్వతి శ్రీను నాయక్, కేతావత్ వాచ్య నాయక్, కేతవత్ హాథిరామ్ నాయక్, తండా పెద్దలు, TRS నాయకులు, తదితరులు పాల్గొన్నారు



## తల్లికి బిడ్డకు పోషకాహారం ప్రాముఖ్యత

మొగుళ్ళపల్లి : వార్త మిర్రర్ : జయశంకర్ జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్లో పోషణ మాసం ప్రోగ్రాం మొగుళ్లపల్లి -4 సెంటర్ లో నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా శ్రీమంతాలు, అన్నప్రాసన, అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగింది. పోషకాహారం ప్రాముఖ్యత , తల్లిపాల ప్రాముఖ్యత , న్యూట్రి గార్డెన్ గురించి వివరించడం జరిగింది. సూపర్వైజర్ రజిత మాట్లాడుతూ. అంగన్వాడి బెనిఫిషరీస్ అందరూ పోషకాహారం అంగన్వాడి కేంద్రంలోని భోజనం చేయాలని, అందరూ ప్రభుత్వ ఆసుపత్రిలోని డెలివరీ కావాలని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వెంకటస్వామి, పంచాయతీ సెక్రెటరీ నరేష్, ఏఎన్ఎం శ్రీలత వార్డ్ మెంబర్ శ్రీనివాస్, అంగన్వాడి టీచర్స్ వెన్నెల ర జిత, అనిత, శ్రీమత ,స్వప్న ఆశ వర్కర్, అంగన్వాడి హెల్పర్స్ గర్భిణీలు, బాలింతలు, పిల్లలు ,మహిళలు హాజరైనారు.

## రాజాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షునిగా గుమ్మడవెల్లి అశోక్ గుప్త

### ప్రధాన కార్యదర్శిగా వాస రాము



వార్త మిర్రర్ జడ్చర్ల బుధవారం రోజు రాజాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో రాజాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షులుగా గుమ్మడవెల్లి అశోక్ గుప్త, ప్రధాన కార్యదర్శిగా వాస రాము, కోశాధికారిగా చిత్తనూరి, రవి, లను ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్నికల పర్యవేక్షకులుగా జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పాలాది రామ్మోహన్, హాజరైనారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మేడిశెట్టి రామకృష్ణ ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో గుముడవేల్లి అచ్చయ్య, గుమ్మడవెల్లి బుచ్చిలింగం,తదితరులు పాల్గొన్నారు

# హిందీ బాషా దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయునికి సన్మానం

### వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ నాయకులు



సంస్థాన్ నారాయణ పురం.వార్త మిర్రర్ : మండలం కేంద్రంలో హిందీ భాష దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వైయస్సార్ తెలంగాణ పార్టీ మునుగోడు నియోజకవర్గం ఇంచార్జి యండి రహీం షరీఫ్ ఆధ్వర్యంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు .సురేందర్ రెడ్డి హిందీ పండితుడు ఎస్ కే ఉస్మాన్ ఉత్తమ జిల్లా ఉపాధ్యాయ అవార్డు అందుకున్న ఉపాధ్యాయుడు పి.శ్రీనివాస్ నుశాలువలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అధితిగా వైయస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర నాయకులు మాదగోని జంగయ్య గౌడ్ మాట్లాడుతూ హిందీ భాష దినోత్సవం సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులకు అభినందనలు తెలుపుతూ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు అందుకున్న పి శ్రీనివాస్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ తెలంగాణ పార్టీ మండలం అధ్యక్షుడు బైకని నరేందర్ యాదవ్, సీనియర్ నాయకుడు లొంగరి యాదగిరి, పాఠశాల ఉపాధ్యాయులు. తదితరులు పాల్గొన్నారు



## తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంగం మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్షులు గా గడ్డమీది బాలరాజు

వార్త మిర్రర్ సెప్టెంబర్ 14 : మేడ్చల్ జిల్లా : తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంగం మేడ్చల్ జిల్లా అధ్యక్షునిగా కుత్బుల్లాపూర్ చెందిన గడ్డమీద బాలరాజు గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం షామీర్పేటలోని మొగుళ్ల వెంకటరెడ్డి గార్డెన్లో జిల్లా ద్వితీయ మహాసభలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన ఎన్నికల్లో అధ్యక్షునిగా బాలరాజును ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా వెంకట్రాంరెడ్డి ఎన్నికయ్యారు. అనంతరం నూతన జిల్లా అధ్యక్ష కార్యదర్శులను కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కే శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పి సాయి బాబా, కోశాధికారి పి శేషారెడ్డి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ సీనియర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## స్వర్ణకారుల సంఘం మండల అధ్యక్షునిగా దాసోజు వెంకటాచారి

సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్ : మండల కేంద్రంలో స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో నూతన ఎన్నికల సమావేశాన్ని నిర్వహించుకున్నారు. ఈ సమావేశానికి జిల్లా హెడ్ కమిటీ కన్వీనర్ తంగళ్ళపల్లి నరసింహ చారి,బేతోజు సత్యనారాయణ చారి ఈ సమావేశంలో స్వర్ణకారుల కుల సంఘ నాయకులు పాల్గొని స్వర్ణకారుల సంఘం నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. ఈ సంఘ మండల కమిటీ అధ్యక్షులుగా దాసోజు వెంకటాచారి,ప్రధాన కార్యదర్శిగా కొండోజు వెంకటేశ్వర్లను,ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎంపికైన అధ్యక్ష, కార్యదర్శులను ఆ సంఘం నాయకులు సన్మానించారు.



### రాజగోపాల్ రెడ్డి సొంత నిధులతో

## రోడ్డు నిర్మాణ పనుల ఏర్పాటు

సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్ : మండల పరిధిలోని డాకు తండా నుండి రంగారెడ్డి జిల్లా లోయపల్లి గ్రామానికి లింకు రోడ్డు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్న సమస్యను మాజీ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి సొంత డబ్బులతో రోడ్డు నిర్మాణానికి ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో డాకు తండా చిల్లాపురం గ్రామ ప్రజలు పాల్గొన్నారు



## కాంగ్రెస్ నుండి బిజెపి లో చేరిన బచ్చన గోని కిరణ్

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : కాంగ్రెస్ పార్టీ నుండి మునుగోడు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బచ్చునగోని కిరణ్ కుమార్ యాదవ్ కొన్ని అనివార్యా కారణాల వల్ల కాంగ్రెస్ పార్టీని వీడి .కాంగ్రెస్ పార్టీకి పదవికి రాజీనామా చేసి బుధవారం రోజున కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సమక్షంలో బిజెపి కండువా కప్పుకొని బిజెపిలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పల లింగస్వామి, కరంటోతూ శ్రీను నాయక్, సురపల్లి శివాజీ,జక్కిడి శ్రీనివాస్, కొనురెడ్డి నర్సింహ,ఉప్పల నాగరాజు రాచకొండ గిరి తదితరులు పాల్గొన్నారు

# బండెనుక బండి కట్టుకొని వచ్చిన నైజాం సర్కారోడని నిలదిసినం ఈ గడ్డపైన

### ములుగు ఎమ్మెల్యే సీతక్క



సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్ : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని గ్రామాలలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ములుగు శాసనసభ్యురాలు సీతక్క హాజరై మాట్లాడుతు మునుగోడు గడ్డ ముమ్మాటికి కాంగ్రెస్ పార్టీదే అని గతంలో పర్యాయాలు పాల్వాయి గోవర్ధన్ రెడ్డి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టారని కొనియాడారు. మహిళలకు అధికార పార్టీలు టికెట్లు ఇవ్వని నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ మహిళలకు గౌరవించి పాల్వాయి స్రవంతిని నిలబెట్టిందని ప్రజలు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం సామాన్యులపై పెట్రోల్,డీజిల్,గ్యాస్ ధరను పెంచిందని చివరకు విమర్శించారు .రాష్ట్రంలోని టిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల హామీలైన నిరుద్యోగ భృతి, ఇంటింటికి ఉద్యోగం, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, దళితులకు మూడెకరాల భూమి లాంటి హామీలను నెరవేర్చలేదని అన్నారు. వరంగల్ సభలో రాహుల్ గాంధీ తెలంగాణ డిక్లరేషన్ ను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కచ్చితంగా అమలు చేస్తామని అన్నారు. మునుగోడులో ఉప ఎన్నికలకు రాజగోపాల్ రెడ్డి కారణమని ఈ ఎన్నికలు ప్రజలు కోరుకున్నాయి కావని అన్నారు. తన కుటుంబ స్వలాభంకోసం 20వేల కోట్ల కాంట్రాక్టర్ల కోసం కన్న తల్లి లాంటి కాంగ్రెస్ ని విడియారని విమర్శించారు. పార్లమెంట్ సభ్యునిగా, శాసన మండలి సభ్యులుగా, శాసనసభ్యులుగా కాంగ్రెస్ పార్టీ అవకాశం కల్పించిందని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసమే రాజీనామా చేస్తే బిజెపిపార్టీలోకి ఎందుకు చేరారని ప్రశ్నించారు.ప్రజలను మభ్య పెట్టడం కోసమే టిఆర్ఎస్,బిజెపి పార్టీలు డ్రామాలాడుతున్నాయని ప్రజలు వీటిని నిశితంగా గమనిస్తున్నారని అన్నారు. ఐదు పర్యాయాలు ఎమ్మెల్యేగా పనిచేసిన పాల్వాయి గోవర్ధన్ రెడ్డి ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదని వారి బిడ్డ స్రవంతిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జిలు గండ్ర సత్యనారాయణ రావు, మాజీ ఎంపీ బలరాం నాయక్, బండ్రు శోభారాణి, చలమల్ల కృష్ణారెడ్డి, గడ్డం మురళీధర్ రెడ్డి, మందుగల బాలకృష్ణ, మన్నె నర్సింహారెడ్డి, ఏపూరి సతీష్,మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు, మహిళలు భారీగా పాల్గొన్నారు.



## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పేదలకు ఎప్పుడు కాంగ్రెస్ పార్టీ జడ్చర్ల ఇన్చార్జి అనిరుద్ రెడ్డి

వార్త మిర్రర్ జడ్చర్ల : తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో డబల్ బెడ్రూంలో హామీ ఇంతవరకు నెరవేర్చలేదని నేటి సమాజంలో ప్రతి ఒక్కరికి కనీసం ఉండడానికి ఇల్లుకట్టుకోవడానికి బట్ట తినడానికి తిండి ఉండాలని అది సమకూర్చే బాధ్యత టిఆర్ఎస్ ప్రభుత్వం పై ఉంద అని కాంగ్రెస్ పార్టీ టిపిసిసి కార్యదర్శి జడ్చర్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. బుధవారం రాజాపూర్ మండల కేంద్రంలో నిరసన దీక్షలో ఆయన మాట్లాడి అర్హులైన వారందరికీ పెన్షన్లు అలాగే ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇల్లు కచ్చితంగా ఇవ్వాలని అలాగే డబల్ బెడ్ రూమ్ త్వరగా వచ్చేటట్టు చూడాలని మండలంలో నిర్మించిన ఇల్లు పూర్తయినా లబ్ధిదారులకు ఇవ్వకపోవడంతో శిథిలావస్థకు చేరుకుంటున్నాయన్నారు అందుకు వెంటనే నిరుపేదలను గుర్తించి లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయాలని ఎమ్మార్వోకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఐఫోన్ల తయారీలోకి వేదాంత



మహారాష్ట్రలో ప్లాంట్ ఏర్పాటు న్యూఢిల్లీ: సెమీకండక్టర్ల ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్న వేదాంత గ్రూప్.. ఇక యాపిల్ ఐఫోన్ల తయారీలోకీ అడుగుపెట్టబోతోంది. ఐఫోన్లతోపాటు టెలివిజన్ ఎక్విపమెంట్ తయారీ కోసం మహారాష్ట్రలో భారీ హబ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఓ ఆంగ్ల చానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో వేదాంత చైర్మన్ అనిల్ అగర్వాల్ తెలిపారు. చైనాకు దీటుగా భారత్ ఎలక్ట్రానిక్ మాన్యుఫాక్చరింగ్ హబ్‌గా ఎదిగేందుకు ఈ ప్లాంట్ దోహదపడనుంది. టాటా గ్రూప్ సైతం ఐఫోన్ల తయారీలోకి ప్రవేశించే ప్రయత్నాల్లో ఉన్నట్లు సమాచారం. ఇందుకోసం తైవాన్ ఎలక్ట్రానిక్స్ దిగ్గజం విస్ట్రాన్‌తో చర్చలు జరుపుతున్నట్లు తెలిసింది. దేశంలో తొలి సెమీకండక్టర్ల(చిప్) తయారీ ప్లాంట్‌ను గుజరాత్‌లో ఏర్పాటు చేయనున్నట్లు వేదాంత గ్రూప్ ఇప్పటికే ప్రకటించింది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038